RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,193 | పేజీలు -12 | శనివారం - 08 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

## సుప్రీం లీడర్‌తో మాట్లాడటం కష్టమే

- ఇరాన్-అమెరికా యుద్ధం నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కు ఆ దేశ సైన్యానికి మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తల నేపథ్యంలో పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.



ఇరాన్-అమెరికా యుద్ధం నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కు ఆ దేశ సైన్యానికి మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తల నేపథ్యంలో పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.దేశ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీతో ప్రస్తుతం నేరుగా మిగతా 2లో

## ఎవరి ప్రాణాలూ తీయాలనుకోవడం లేదు.. ఇరాన్‌ను ఒప్పించడమే నా మొదటి ప్రాధాన్యం

- ఇరాన్‌తో యుద్ధం కన్నా ఒప్పందానికే మొగ్గు చూపుతానన్న ట్రంప్
- అణ్వాయుధాలను అభివృద్ధి చేయనివ్వబోమని హెచ్చరిక



పశ్చిమాసియా దేశమైన ఇరాన్‌పై సైనిక చర్యకు బదులుగా ఆ దేశంతో ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికే తాను ప్రాధాన్యం ఇస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, టెహ్రాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, దీనిని నిరోధించేందుకు మిగతా 2లో

## మన పక్కనే ఉన్న వివక్షను తుడిచివేయొద్దా



- అగ్రవర్ణాలకు కవిత విజ్ఞప్తి.. రిజర్వేషన్లపై సంచలన వ్యాఖ్యలు
- నాకేం సంబంధం అని మాట్లాడుతున్నారు
- సమాజంలో వనరులు అందరికీ సమానంగా అందాలనేదే మనందరి ఆలోచన కావాలని తెలంగాణ రక్షణ సేకన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

సమాజంలో వనరులు అందరికీ సమానంగా అందాలనేదే మనందరి ఆలోచన కావాలని మిగతా 2లో

## వర్షాల కోసం తెలంగాణ ప్రభుత్వం
# వరుణయాగం .. ముహూర్తం ఫిక్స్
### ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో వరుణయాగం

యాగం నిర్వహించనున్న యాదగిరిగుట్ట ఆలయ వేద పండితులు, అర్చకులు

పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట



శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.

## నైనీ గని నుంచి ఎన్టీపీపీకి చేరిన తొలి బొగ్గు రైలు.



- మంచిర్యాల, ఆగస్టు 6: మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు రావడం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు.
- ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు.
- గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది.

మంచిర్యాల, ఆగస్టు 6: మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు రావడం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. మిగతా 2లో

### భయపడొద్దు, నేనున్నాను: టీఎంసీ-శివసేన
## రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా
### ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్

- ★ టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- ★ "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- ★ పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన మిగతా 2లో



## డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?: జగన్

డీఎస్సీ అభ్యర్థులపై దాడులను ఖండిస్తున్నామంటూ జగన్ ప్రకటన

లోకేశ్‌ను కాపాడేందుకే ప్రభుత్వం దాడులు చేయిస్తోందని ఆరోపణ

డీఎస్సీ లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలన్న జగన్

## అన్ని పనులను ఒకే వ్యవస్థ పరిధిలోకి తేవాలి
### ఓఆర్ఆర్ నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలి

ఓఆర్ఆర్ నిర్వహణ సరిగా లేకపోవడం, దానిపై ఎక్కడికక్కడ వాహనాలను నిలపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి

కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ప్రారంభించిన రేడియల్ రోడ్డు 1ను డిసెంబర్ 9వ తేదీ నాటికి పూర్తి చేయాలి

రేడియల్ రోడ్ల నిర్మాణంలో ఎదురయ్యే అడ్డంకులను వీలైనంత తొందరగా పరిష్కరించాలి



అన్ని పనులను ఒకే వ్యవస్థ పరిధిలోకి తేవాలి
ఓఆర్ఆర్ నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలి
ఓఆర్ఆర్ నిర్వహణ సరిగా లేకపోవడం, దానిపై ఎక్కడికక్కడ వాహనాలను నిలపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి
కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ప్రారంభించిన రేడియల్ రోడ్డు 1ను డిసెంబర్ 9వ తేదీ మిగతా 2లో

## టీడీపీ అంటే తెలుగు దుశ్శాసన పార్టీ



- టీడీపీ అంటే తెలుగు దుశ్శాసన పార్టీ అని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.
- ఒక మహిళను టీడీపీ మంత్రి వేధించడం దారుణం. కూటమిది మంత్రి వర్గమా లేక వేధింపుల వర్గమా అనే అనుమానం కలుగుతోంది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

టీడీపీ అంటే తెలుగు దుశ్శాసన పార్టీ అని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి. ఒక మహిళను టీడీపీ మంత్రి వేధించడం దారుణం. కూటమిది మంత్రి వర్గమా లేక వేధింపుల వర్గమా అనే అనుమానం కలుగుతోంది మిగతా 2లో

### జగన్ అండ్ కోను కంట్రోల్ చేయడానికి
## నాకు రెండు నిమిషాలు చాలు
### ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తాం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది.
- ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు.
- మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు.
- స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.
- జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు అన్నారు. కానీ అంత రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహించారు.
- డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరు గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు అన్నారు. మిగతా 2లో

## తోలు తీస్తాం.. కట్టేస్తాం



- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా హెచ్చరించారు.
- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ నేతలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష వద్ద నెలకొన్న పరిస్థితులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
- డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన వైసీపీ నేతలపై మండిపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా హెచ్చరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో మిగతా 2లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# సుప్రీం లీడర్‌తో మాట్లాడటం కష్టమే

సంప్రదింపులు జరపడం చాలా కష్టంగా మారిందని అన్నారు. అయితే, దేశానికి ఆయన నాయకత్వం ఇప్పటికీ గొప్ప బలమని కొనియాడారు.ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయిల్ సంయుక్తంగా జరిపిన దాడిలో అప్పటి ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారు. అదే సమయంలో మొజ్తబా తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. అప్పటి నుంచి ఆయన బహిరంగంగా కనిపించలేదు. ఆయనకు తీవ్ర గాయాలు కావడం వల్ల చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఆయన తన తండ్రి అలీ ఖమేనీ అంత్యక్రియలకు కూడా హాజరుకాలేదు.అధ్యక్షుడు పెజెష్కియాన్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో మొజ్తబా ఖమేనీతో నేరుగా మాట్లాడటం కష్టమని, అయినప్పటికీ ఆయన ఉనికి తమకు గొప్ప బలాన్ని ఇస్తోందని, అదే మాకు ముందుకు సాగేందుకు ధైర్యాన్ని ఇస్తోందని అన్నారు. ఆయన బహిరంగంగా కనిపించకపోయినా, లిఖితపూర్వక ప్రకటనల ద్వారా ప్రభుత్వాన్ని దిశానిర్దేశం చేస్తున్నారని ఇరాన్ అధ్యక్షుడు అన్నారు. గతంలో తనకు మొజ్తబా ఖమేనికి మధ్య సమావేశాలు ఎంతో సానుకూలంగా జరిగాయని చెప్పారు. ప్రస్తుతం కొందరు కావాలనే ఆయనపై భిన్నమైన అభిప్రాయాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.మరోవైపు, ఇరాన్ అత్యున్నత అధికారంలో విభేదాలు ఉన్నాయని పలు వార్తా నివేదికలు వెలువడుతున్నాయి. ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, సుప్రీం లీడర్ మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయని నివేదించాయి. భద్రతా వ్యవహారాలు, అణు చర్చల వంటి కీలక నిర్ణయాల్లో సుప్రీంలీడర్ మొజ్తబా ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ అహ్మద్ వహీదీకి మద్దతు ఇస్తున్నట్లు ప్రచారం జరిగింది. పెజెష్కియాన్ పలు సందర్భాల్లో రాజీనామా చేస్తానని హెచ్చరించినట్లు, ఈసారి అలాంటి ప్రయత్నాలను అడ్డుకోబోమనే సంకేతాలను సుప్రీంలీడర్ ఇచ్చినట్లు ఇజ్రాయిల్ మీడియా నివేదించింది.

## ఎవరి ప్రాణాలూ తీయాలనుకోవడం లేదు..

## ఇరాన్‌ను ఒప్పించడమే నా మొదటి ప్రాధాన్యం

అన్ని ప్రత్యామ్నాయ మార్గాలు తెరిచే ఉన్నాయని చెప్పారు.బుధవారం లాస్‌వేగాస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో అమెరికా జరిపిన దాడుల వల్ల ఇరాన్ బలహీనపడిందని, అందుకే దౌత్య మార్గంలో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. "మేము వారిపై తీవ్రస్థాయిలో దాడులు చేశాం. కానీ, ఎవరి ప్రాణాలను బలి తీసుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే ఇరాన్‌తో ఒక ఒప్పందానికి రావడానికే మొగ్గు చూపుతున్నాను" అని ట్రంప్ వివరించారు.ఈ సందర్భంగా ట్రంప్ ఒక సంచలన విషయాన్ని వెల్లడించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇరాన్‌పై అత్యంత భారీ దాడికి తాము సిద్ధమయ్యామని, అయితే తమపై దాడి చేయవద్దని, చర్చలు జరుపుదామని ఇరాన్ నుంచే విజ్ఞప్తి రావడంతో ఆ దాడిని తాత్కాలికంగా ఆపినట్లు తెలిపారు. "'దయచేసి దాడి చేయవద్దు, చర్చలు జరుపుదాం' అని వారు నన్ను కోరారు. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి, ముందు ఏం జరుగుతుందో చూద్దాం" అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌కు అణ్వాయుధం ఉండటానికి వీల్లేదని, ఈ విషయంలో తమ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోందని ట్రంప్ తేల్చిచెప్పారు.ఇదిలా ఉండగా, ఇరాన్ కూడా దౌత్యపరమైన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ప్రపంచంలోనే అత్యంత కీలకమైన చమురు రవాణా మార్గమైన హర్మూజ్ జలసంధి విషయంలో ఒమన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రకటించింది. ఈ చర్చలు తుది దశలో ఉన్నాయని ఇరాన్ విదేశాంగ శాఖ తెలిపింది. అయితే, ఈ చర్చలు కేవలం ఒమన్‌తో మాత్రమేనని, అమెరికాతో తాము ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరపడం లేదని స్పష్టం చేసింది.

# మన పక్కనే ఉన్న వివక్షను తుడిచివేయొద్దా

తెలంగాణ రక్షణ సేకన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సామాజిక న్యాయం అనగానే అగ్రవర్ణాలకు వ్యతిరేకం అనుకుంటారు..కానీ నరులు సమానంగా పంచుకోవాలన్నదే సామాజిక న్యాయం అన్నారు. అగ్రవర్ణ మిత్రులు ఒక్కసారి పునరాలోచించాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. వంద మందికి వంద రొట్టెలు ఉంటే తలా ఒక్కటి తినటం న్యాయం, ధర్మం. కానీ పది మంది బలవంతులు 90 రొట్టెలు తింటుంటే, 90 మంది బలహీనులు పది రొట్టెలు తింటున్నారని ఇది న్యాయమా? ధర్మమా అని ప్రశ్నించారు. భారత దేశంలో ఎప్పుడు ఏ పరివర్తన వచ్చినా అగ్రవర్ణాల్లోని ప్రజాస్వామ్యవాదులు కలిసి వచ్చి ఆ మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. ఇవాళ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో కవిత మాట్లాడారు.అందుకే తెలంగాణలో కుల వివక్ష:క్షత్రియుడైన గౌతమ బుద్ధుడు, సామూమహారాజు స్ఫూర్తితో అగ్రవర్ణ మిత్రులు సామాజిక న్యాయం కోసం కృషి చేయాలన్నారు. గౌతమబుద్ధుడు, సాహూమహరాజు ఆదర్శంతో సామాజిక న్యాయం కోసం టీఆర్ఎస్ పాటుపడుతుందన్నారు. దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో దొరలనందరినీ గడీల నుంచి తరిమికట్టడంతో ఆర్థికంగా ఉన్న అసమానతలను తొలగించే ఒక అడుగు పడిందన్నారు. కానీ సామాజికంగా, కుల వివక్షపై జరగాల్సిన పోరాటాలు అనుకున్నంత స్థాయిలో జరగలేదన్నారు. అందుకే తెలంగాణలో ఇప్పటికీ కుల వివక్ష, సామాజిక అన్యాయం జరుగుతోందన్నారు. ఈ న్యాయం చేసేందుకు టీఆర్ఎస్ సంకల్పం తీసుకుంటోందన్నారు.సామాజిక న్యాయం పై కవితకు ఏం సంబంధమని కొంత మంది మాట్లాడుతారు. అలాంటి వారికి చెబుతున్నా చెవురు విప్పి వినాలన్నారు. నేను ఓ అగ్రవర్ణంలో పుట్టాను ఇది నా చేతుల్లో లేని పని కానీ నేను ఎలా జీవించాలి ఎవరికి కోసం పని చేయాలో మాత్రం నా చేతులో ఉందన్నారు. అందుకే అణగారిన వర్గాల కోసం, కనీసం వార్డు మెంబర్ కూడా కాలేకపోయిన కులాలతో కలిసి పని చేస్తూ వారికి సాధికారత తెచ్చే వరకు నా జీవితం అంకితం చేస్తున్నానని చెప్పారు. విదేశాలకు వెళ్తున్న మన వారిని అక్కడి వారు వివక్ష చూపుతుంటే అది రేసిజం అంటున్నాం. మరి మన పక్కనే ఉన్న వివక్షను వివక్షను తుడిచివేయొద్దా అని అన్నారు. స్వతంత్ర్యం వచ్చిన నాడే ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఇచ్చారో ఆనాడే బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి ఉంటే ఇప్పుడు మన దేశం అమెరికాతో పోటీపడేవారిమన్నారు. మనలో పరివర్తన రావాలన్నారు. బ్యాకులాగ్ ఉన్నా ప్రతి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో 56 శాతం బీసీ జనాభా ఉంటే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బిల్లు పెట్టిందని విమర్శించారు. ఈ బిల్లును రాష్ట్ర పతి వద్ద పెండింగ్ పెట్టి రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మాత్రం ప్రేమలేఖలు రాసుకుంటున్నారని విమర్శించారు.

## నైనీ గని నుంచి ఎస్‌టీపీపీకి చేరిన తొలి బొగ్గు రైలు.

గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.59 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి.

# టీడీపీ అంటే తెలుగు దుశ్శాసన పార్టీ

అంటూ ఘాటు విమర్శలు చేశారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఆ మంత్రిని వెంటనే భర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి స్థానంలో ఉన్న ఓ వ్యక్తి.. ఎన్ఆర్ఐ మహిళను వేధించడమేంటి?. తన సేవల కోసం వివరించడానికి ఒక మహిళ తన టీమ్‌తో వస్తానంటే ఆమెను మాత్రమే సదరు ఒంటరిగా రమ్మని చెప్పారంట. వెంటనే ఆ మంత్రిని బర్తరఫ్ చేయాలి. టీడీపీ అంటే తెలుగు దుశ్శాసన పార్టీ. ఆ మంత్రిపై కేసు పెట్టి విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కూటమి నేతలు మన రాష్ట్ర పరువును విదేశాల్లో కూడా తీస్తున్నారు. మహిళల గౌరవం విషయంలో ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?.చంద్రబాబుకి చిత్తశుద్ధి ఉంటే ఆ మంత్రిని వెంటనే భర్తరఫ్ చేయాలి. ఇంత పెద్ద తప్పు చేసిన మంత్రిని రోడ్డుపై నడిపిస్తారా?. మేక, కోడిని కోస్తే మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి రోడ్డుపై నడిపించారు. ఇప్పుడు ఈ మంత్రి విషయంలో ఏం చేస్తారు?. కేబినెట్‌లో ఉన్న ముగ్గురు మహిళా మంత్రులు ఆ వేధింపుల మంత్రిని మెడ పట్టుకొని బయటకు గెంటేసే దమ్ముందా?. మహిళలపై ఈగ వాలితే నేనుంటా అన్న పవన్ కళ్యాణ్ ఏమయ్యారు?. ఈ విషయంలో ఎందుకు స్పందించలేదు

# తోలు తీస్తాం.. కట్టేస్తాం

వైసీపీ నేతలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష వద్ద నెలకొన్న పరిస్థితులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన వైసీపీ నేతలపై మండిపడ్డారు. మంత్రి లోకేశ్, సీఎం నారా చంద్రబాబుపై తీవ్ర విమర్శలు చేయడాన్ని ఆయన ఖండించారు.

**తోలుతీస్తాం..**

ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్‌ను విమర్శిస్తూ ఉంటే ఊరుకుంటామా అని మండిపడ్డారు. 'మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగి ఉంటే చర్చకు రమ్మంటే రాలేదు. వైసీపీ నిరాహార రిలే దీక్షకు అనుమతి లేదు. శాంతియుతంగా జగన్‌ను బండ బూతులు తిడితే ఊరుకుంటారా. మా నాయకుడు చంద్రబాబు, లోకేశ్‌పై దూషణలు చేశారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఇష్టమొచ్చిన వేషాలు వేస్తే చూస్తూ ఊరుకోం. రోడ్డుపై కూర్చుని చంద్రబాబును, లోకేశ్‌ను తిడితే తోలుతీస్తాం. ఇప్పుదాకా ఊరుకున్నాం.. ఇక నుంచి ఒప్పుకోం. వెల్లంపల్లి శ్రీనివాస్ ఎక్కడ కనిపిస్తే అక్కడ కట్టేస్తాం. చంద్రబాబు, లోకేశ్ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. వైసీపీ నిరాహార దీక్ష చేసుకోవాలంటే ధర్నా చౌక్‌లో చేసుకోవాలి. రోడ్డుపై చేస్తూ చంద్రబాబునూ, లోకేశ్‌ను బూతులు తిడతామంటే ఊరుకోం. " అని బోండా ఉమా హెచ్చరించారు.

# 152 మీటర్ల ఎత్తుకు ఒప్పించండి

ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణం ఎత్తు పెంచడానికి అనుమతించేలా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బరాజ్ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని పేర్కొన్నారు. కాబట్టి కనీసం 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు. ఢిల్లీ పర్యటనకు వచ్చిన సీఎం.. బుధవారం ఉదయం కేంద్రమంత్రిని ఆయన కార్యాలయంలో కలిశారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ఈ ప్రాజెక్టుకు అనుమతుల మంజూరు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానికి పీఎంఓ స్పందించి జలవనరుల శాఖకులేఖ పంపడం తదితర విషయాల గురించి పాటిల్‌కు ముఖ్యమంత్రి వివరించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణానికి గతంలోనే ఉభయ రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే 152 మీటర్ల వరకు ఎత్తుతో బరాజ్ నిర్మించే అంశంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం చేసిందని, ఆ అధ్యయనం ప్రకారం152 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మించినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందని చెప్పారు. ఆ ముంపులోనూ 50 శాతం నదీ గర్భంలోనే ఉంటుందని వివరించారు. ఒకవేళ 148 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే గ్రావిటీ ద్వారా కావల్సినంత నీరు సరఫరా చేయలేమని అన్నారు. ఈ అంశంపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీఎంఓ నుంచి లేఖ అందిందని ముఖ్యమంత్రికి పాటిల్ చెప్పారు. దీనిపై తొలుత కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్య కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు. పాలమూరు--రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను ముఖ్యమంత్రి కోరారు. బుధవారం పార్లమెంట్ భవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో పాటు కేంద్రమంత్రిని కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్ల నిధులను వ్యయం చేసిందని చెప్పారు. అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయి, ప్రాజెక్టుల వ్యయం పెరుగుతోందని వివరించారు. ప్రదానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన దివంగత మాతృమూర్తి హీరాబెన్ మోదీలను సోషల్ మీడియా వేదికగా దూషించిన ఘటనలపై బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనీసం ఒక్క కేసైనా నమోదు చేశారా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో తమ ప్రభుత్వం పూర్తిగా చట్ట ప్రకారమే ముందుకు వెళ్తోందన్నారు. సోషల్ మీడియాలో ప్రధానిని, ఆయన తల్లిని దూషిస్తున్నారంటూ హైదరాబాద్‌కు చెందిన బీజేపీ కార్యకర్త చేసిన ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కాగా కేసు నమోదు చేసిన సైబరాబాద్ పోలీసు అధికారిని బదిలీ చేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో భేటీ తర్వాత సీఎం మీడియాతో పిచ్చాపాటీగా మాట్లాడారు. వచ్చిన ఫిర్యాదు ఆధారంగానే పోలీసులు కేసు నమోదు చేశారని రేవంత్ చెప్పారు. 'ప్రధానిపై, ఆయన తల్లిపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన కేసుకు సంబంధించి డీఎస్పీ బదిలీ వ్యవహారంపై ఢిల్లీలో పనీపాటా లేని కొందరు విమర్శలు చేస్తున్నారు..'అని పరోక్షంగా కిషన్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారుల బదిలీ అనేది ముఖ్యమంత్రికి రాజ్యాంగం కల్పించిన విచక్షణాధికారమని, తన బాధ్యతల్లో అది కూడా ఒకటని పేర్కొన్నారు. బీజేపీ నేతలే వేరేవాళ్లను దారుణంగా తిడుతున్నారని, కాంగ్రెస్ నేతలను, ప్రతిపక్ష పార?టల నాయకులను, విద్యార్థులను అభ్యంతరకరమైన పదాలతో దూషిస్తున్నారని మండిపడ్డారు.

# జగన్ అండ్ కోను కంట్రోల్ చేయడానికి నాకు రెండు నిమిషాలు చాలు

కానీ అంత రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహి ంచారు. డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరు గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శించారు. అయినా వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటి? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమర్శించారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు.ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలకు తాగునీటి కోసం నీళ్లు ఇస్తామని వెల్లడించారు. ఎల్‌నినో గురించి మంత్రులు ప్రజలకు తెలపాలని సూచించారు. ఇంత వర్షాభావం ఉన్న కూడా మంచినీటికి కూడా మనం నీళ్లు ఇస్తున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా తొలిసారి థింసా గిరిజన నృత్యానికి గిన్నిస్ రికార్డు వచ్చిందని ప్రస్తావించారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర ప్రజల్లో ఓ సెంటిమెంట్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అక్కడ ల్యాండింగ్ కూడా సముద్రం మీద నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత భారత్ ఈ రెండు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రుల ప్రసంగాల్లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. క్వాంటం వ్యాలీ జనవరిలో ప్రారంభమవుతుందని ప్రకటించారు.'దిశా' అనేది అసలు చట్టం రూపం నోచుకోలేదని సీఎం తెలిపారు. అయినా 'దిశా' పోలీస్ స్టేషన్లు, వాహనాలని చెప్పి హడావుడి చేశారని దుయ్యబట్టారు. 'దిశా' చట్టం అని పంపితే కేంద్రప్రభుత్వం తిరస్కరించి వెనక్కు పంపిందని ప్రస్తావించారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిన్న దేవరపల్లిలో పర్యటించారని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆయన పర్యటన సందర్భంగా రైతన్నల పొలాలను గొడ్డలి పార్టీ శ్రేణులు నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్టగొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్ర పటాలు పగలకొట్టడం ఆక్షేపణీయమని అన్నారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని ఆగ్రహించారు. అనేకమంది రైతులు తనకు మెసేజ్‌లు పంపారని తెలిపారు. తమ పంట దెబ్బతిందని అన్నదాతలు తనకు వివరించారని అన్నారు. చివరకు జగన్ పరామర్శలు అంటే జనం భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు.రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లుగా మందు తాగించి ప్రజలను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. గంజాయి బ్యాచ్‌ను జెన్ జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా రూ.1100కోట్లు విద్యుత్ రాయితీలు ఇచ్చామని ప్రస్తావించారు. ఆక్వా ఫీడ్ ఎక్స్‌పోర్ట్ 50శాతం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని తెలిపారు.ఈ నెల 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో సీఎం కాన్వాయ్ ప్రయాణించి నేరుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు వస్తుందని వెల్లడించారు. అక్కడ వాటి తాళాలను ముఖ్యమంత్రికి అందజేస్తారని చెప్పారు. విజయదశమి నాటికి మంత్రుల క్వార్టర్స్‌ను సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్) సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీని పరిధిలోని అన్ని ప్రాంతాలను, అన్ని రంగాలను పరిగణనలోకి తీసుకుంటూ పూర్తిస్థాయి అభివృద్ధికి సూక్ష్మ ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ ప్రణాళికల్లో విద్యాసంస్థలను, విశ్వవిద్యాలయాలను కూడా కలుపుకొని ముందుకెళ్లాలని.. ఆంధ్ర యూనివర్సిటీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. విశాఖ రీజియన్ పరిధిలో కొత్త ప్రాజెక్టులు.. సీఆర్‌జడ్ రీ-క్లాసిఫికేషన్, వైజాగ్ బే సిటీ, బే-సిటీ అథారిటీ ఏర్పాటు తదితర అభివృద్ధి ప్రణాళికలపై బుధవారం ఆయన ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. వీఈఆర్ పరిధిలో రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులు రావడానికి అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రైవేటు రంగం నుంచి 5.3 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పారు. అయితే రూ.3.50 నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ఖర్చుచేయాల్సి వస్తుందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్ తదితర భారీ పరిశ్రమలు విశాఖ వచ్చాయని ప్రస్తావించారు. విశాఖలో ఐటీ, డేటా సెంటర్లు సహా వివిధ రంగాలకు చెందిన ఎకో సిస్టం ఏర్పాటైందని, దీనికనుగుణంగా వీఈఆర్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.వీఈఆర్ ప్రాజెక్టులో వైజాగ్ బే సిటీది కీలక పాత్ర అని ముఖ్యమంత్రి చెప్పారు. దీని ద్వారా పెద్దఎత్తున పట్టణాభివృద్ధి పనులు జరగాలని, ఇందుకోసం వివిధ పథకాల నిధులను కన్వెర్జెన్స్ చేసి ఈ ప్రాజెక్టు కోసం వినియోగించాలని దిశా నిర్దేశం చేశారు. కేంద్ర నిధులను మరింతగా రాబట్టడంపైనా దృష్టి సారించాలన్నారు. వీఈఆర్ పరిధిలో ఉన్న 6 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల్లో అద్భుతమైన అభివృద్ధి జరగాలని సీఎం సూచించారు. 'శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టు మొదలుకుని రాజమహేంద్రవరంలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు ప్రతి టూరిజం స్పాట్‌తో సహా ప్రతి రంగాన్నీ అభివృద్ధి చేసేలా.. పెట్టుబడులు వచ్చేలా చేయడంతోపాటు అవసరమైన మేరకు ఎక్స్‌పీరియన్స్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

# బాబూ.. రైతుల ఆత్మహత్యలు కనిపించడం లేదా?

'చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు నష్టపోతున్నాయి. విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు. చంద్రబాబుది వెన్నుపోటు పార్టీ. చంద్రబాబు వల్ల ప్రజలకు బాధే మిగిలింది. 27 నెలల బాబు పాలనలో రైతులకు గిట్టుబాటు ధర లేదు. రాష్ట్రంలో రైతులు రోడ్డునపడ్డారు. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి కనబడటం లేదా?. బాధిత రైతు కుటుంబాలను కనీసం పరామర్శించలేదు.చంద్రబాబు పాలనలో రైతులు నష్టపోయారు. పొగాకుతో పాటు ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. పొగాకు రైతులు ఆందోళనలో ఉన్నారు. గిట్టుబాటు ధర రాక వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వ పెద్దలు పరామర్శించలేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో పొగాకు ధర రూ.289గా ఉంది. కానీ, ఇప్పుడు కేజీ పొగాకు ధర రూ.236 మాత్రమే పలుకుతోంది. కూటమి ఉత్తరాది ప్రాంతంలో టొబాకో బోర్డు 49.70 మిలియన్ కేజీల పొగాకును కొనుగోలు చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చినప్పటికీ 10 మిలియన్ కేజీలు (20% కంటే తక్కువ) మాత్రమే కొనుగోలు చేశారు. ?రాష్ట్రంలో ఈ సంవత్సరం 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి కాగా. ఇప్పటివరకు కేవలం 47.3 మిలియన్ కేజీలు (సుమారు 21%) మాత్రమే కొనుగోలు జరిగింది. ?వేలం కేంద్రాలలో 30% నుండి 40% వరకు పొగాకును రిజెక్ట్ చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి ప్రతి గ్రేడ్‌కు ప్రారంభ ధరను నిర్ణయించడం వల్ల కంపెనీల మధ్య పోటీ పెరిగి రైతులకు మంచి ధర లభించింది. రూ. 3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ. 7,800 కోట్ల మేర కొనుగోళ్లు చేపట్టాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రూ. 1 లక్ష వరకు సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. 84.66 లక్షల మంది రైతులకు రూ. 2,050 కోట్లు అందించాం. చంద్రబాబు వచ్చాక సున్నా వడ్డీ పథకం రద్దు చేశారు. రైతు భరోసా సాయంలో కూడా కోతలు పెట్టారు. చంద్రబాబు పాలన రైతులకు హానికరం. కూటమి ప్రభుత్వం దళారీతో రాజీ పడింది. దళారులు సిండికేటుగా మారి రైతుల పొట్టగొడుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఆదుకుంటాం' అని హామీ ఇచ్చారు. అంతకుముందు.. వైఎస్ జగన్‌తో దేవరపల్లి పొగాకు రైతులు తమ ఆవేదనను చెప్పుకున్నారు. గిట్టుబాటు ధర లేదని వాపోయిన పొగాకు రైతులు. కూటమి ప్రభుత్వం వచ్చాక నష్టపోయామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఎమ్మెల్యే, ఎంపీగానీ ఇక్కడికి రాలేదన్న రైతులు. 98 శాతం పొగాకును రూ.170కే కొంటున్నారు. మీరు వస్తున్నారని రూ.10 పెంచారు.వైఎస్సార్‌సీపీ హయాంలో లక్ష వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో రుణానికి వడ్డీ వసూలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు. కేజీ పొగాకుకు రూ.70 నష్టపోతున్నాం.

# అన్ని పనులను ఒకే వ్యవస్థ పరిధిలోకి తేవాలి

హైదరాబాద్: ప్రజలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి రోడ్ నెట్‌వర్క్‌కు సంబంధించిన అన్ని పనులను ఒకే వ్యవస్థ పరిధిలోకి తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు చెప్పారు. హైదరాబాద్, హెచ్ఎండీఏ పరిధిలో అత్యంత కీలకమైన రోడ్ నెట్‌వర్క్ విస్తరణ, జరుగుతున్న పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షలో హెచ్ఎండీఏ, హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రోడ్ల నిర్మాణంలో ప్రధానమైన భూసేకరణ, రుణ సేకరణ, నిర్వహణ వంటి అంశాలతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు, నగరంలోని ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఇతర రోడ్లన్నింటినీ ఒకే వ్యవస్థ పరిధిలోకి తేవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఓఆర్ఆర్ నిర్వహణ సరిగా లేకపోవడం, దానిపై ఎక్కడికక్కడ వాహనాలను నిలపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఓఆర్ఆర్ నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రేడియల్ రోడ్ల నిర్మాణం వేగవంతం కావాలని, కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ప్రారంభించిన రేడియల్ రోడ్డు 1ను డిసెంబర్ 9వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. రేడియల్ రోడ్ల నిర్మాణంలో ఎదురయ్యే అడ్డంకులను వీలైనంత తొందరగా పరిష్కరించాలని, రోడ్ల నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టం చేశారు. రోడ్లకు ఇరువైపులా పచ్చదనం ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, బుద్వేల్ ట్రంపెట్ ఇంటర్‌చేంజ్ నిర్మాణం, బంజారాహిల్స్ నుంచి శిల్పా లేఅవుట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను త్వరగా మొదలుపెట్టాలని చెప్పారు. హైదరాబాద్ మహానగర భవిష్యత్తు రోడ్ల విస్తరణ, అభివృద్ధి పైనే ఆధారపడి ఉందని, అందుకోసం అవసరమైన భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని, ఇందులో అలసత్వం చూపరాదని అధికారులకు స్పష్టంగా చెప్పారు. రోడ్ల విస్తరణకు జరిపే ల్యాండ్ పూలింగ్ విషయంలో మధ్యవర్తుల జోక్యం ఉండరాదని, టీడీఆర్‌లు జారీ చేసే విషయంలో కూడా ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని చెప్పారు.

# భయపడొద్దు, నేనున్నాను: టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. "ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.

# డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?: జగన్

అమరావతి: డీఎస్సీ-2025 ప్రశ్నాపత్రం లీకేజీ, నియామకాల్లో అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న నిరుద్యోగ యువతపై ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కుమారుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కాపాడేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇంతగా దిగజార్చుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు జగన్ ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతూ విజయవాడలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారిపై అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దాడి చేసి, శిబిరాన్ని ధ్వంసం చేశారని జగన్ ఆరోపించారు. పోలీసుల కళ్లెదుటే ఈ దౌర్జన్యం జరిగిందని, టెంట్లు పీకేసి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సహా నిరుద్యోగులపై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారని పేర్కొన్నారు. మహిళలని కూడా చూడకుండా దాడులకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు కేవలం విజయవాడకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా దీక్షా శిబిరాలపై నిర్బంధకాండ కొనసాగుతోందని జగన్ తెలిపారు. చిలకలూరిపేట, కనిగిరి, యాడికి, తాడిపత్రి, పలమనేరు, రేపల్లె, గుంటూరు, పొన్నూరు, వేమూరు, మాచర్ల, గురజాల, కందుకూరు, బాపట్ల వరకు పలుచోట్ల నిరసన శిబిరాలపై దాడులు చేసి, నాయకులను నిర్బంధించారని వివరించారు. శాంతియుతంగా ప్రశ్నించే హక్కును కూడా నిరుద్యోగ యువతకు లేకుండా చేశారని మండిపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని చెబుతున్నప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు ఉంచారు.
1. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి. 2. ప్రస్తుతం రూ.9,000 కోట్లకు చేరిన విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. 3. ఎన్నికల మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 చొప్పున గత రెండేళ్ల బకాయిలతో సహా నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలి. "చంద్రబాబు గారూ... మీరు దీక్షా శిబిరాలను ధ్వంసం చేయవచ్చు, పోలీసులను ప్రయోగించి అరెస్టులు చేయించవచ్చు. కానీ డీఎస్సీ లీకేజీ ఆధారాలను చెరిపేయలేరు. నిరుద్యోగ యువతలో రగులుతున్న ఆగ్రహాన్ని అణచివేయలేరు. న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదు" అని జగన్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం...

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రూ.100 కోట్ల నిధులు మంజూరు

ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు క్షేత్రస్థాయిలో పర్యటన

త్రాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

ఏదులాపురం మున్సిపాలిటీలో మార్నింగ్ వాక్ నిర్వహించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి



ఏదులాపురం, ఆగస్టు 07: లోకల్ గైడ్:ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, సత్యనారాయణపురం, ఇందిరమ్మ కాలనీలలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్‌తో కలిసి కాలినడకన కాలనీల్లో తిరుగుతూ మంత్రివర్యులు అభివృద్ధి పనులు, పారిశుధ్య పరిస్థితులు, ప్రజా మౌళిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను విలీనం చేసి ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం రూ.100 కోట్ల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌళిక వసతులను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాల్లో తుమ్మ చెట్లు పెరగడం, రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండడం వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటి శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన డ్రైనేజీ నిర్మాణంతో పాటు ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య ఉందని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, దానిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. విద్యుత్ తీగలకు సంబంధించిన సమస్యలను కూడా సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు.కొంతమంది ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాల కోసం వినతులు అందజేశారని, వాటిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పార్కుల అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని, ఈ నెలాఖరులోగా వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి పనిని నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.సాయిగణేష్ నగర్ లో రోడ్డు వెంట ఉన్న టీ స్టాల్ లో కూర్చుని టీ త్రాగి అనంతరం ఇందిరమ్మ కాలనీలో పర్యటించారు. వర్షం పడుతున్న కాలి నడకన గొడుగు చేత పట్టుకుని తిరిగి పరిసరాలను పరిశీలిస్తూ కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్



ఖమ్మం జిల్లా వైరా ఆగస్టు 07: లోకల్ గైడ్:తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తిరుపతి నుంచి కాలినడకన తిరుమల క్షేత్రానికి చేరుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్.. తన సతీమణి లలిత, కుమార్తెలు గాయత్రి, చందనలతో కలిసి స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తన సతీమణి ఇందుమతితో కలిసి శ్రీవారి సేవలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.దర్శన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. వైరా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మరింత అంకితభావంతో సేవ చేసే శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. వైరా ప్రజల ఆశీస్సులు, సహకారంతో నియోజకవర్గ పురోగతికి నిరంతరం కృషి చేస్తామని వారు వెల్లడించారు.

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు, నేతన్నలకు , శుభాకాంక్షలు-

తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్రంలోని చేనేత కార్మికులు, నేతన్నలు, చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత రంగం ప్రతీకగా నిలుస్తుందని, చేనేత వస్త్రాలు మన దేశ కళాత్మక నైపుణ్యానికి అద్దం పడతాయని ఆయన పేర్కొన్నారు. తరతరాలుగా తమ నైపుణ్యంతో చేనేత కళను సజీవంగా ఉంచుతున్న నేతన్నల సేవలు అమూల్యమైనవని కొనియాడారు.చేనేత రంగం అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం అందించే దిశగా కృషి కొనసాగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వినియోగించడం ద్వారా నేతన్నలకు అండగా నిలవాలని, చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి చేనేత కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# చేనేత కార్మికులకు శుభాకాంక్షలు. రాష్ట్ర రోడ్డు భువనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.భారతీయ సంస్కృతికి, అద్భుతమైన కళానైపుణ్యానికి సజీవ సాక్ష్యం మన చేనేత. మగ్గంపై అద్భుతాలు సృష్టిస్తూ మన సంప్రదాయాన్ని బతికిస్తున్న చేనేత కార్మికులందరికీ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జనతా కార్మికులకు 'జాతీయ చేనేత దినోత్సవ' శుభాకాంక్షలు తెలిపారు.మనమంతా చేనేత వస్త్రాలను ధరిద్దాం.. మన నేతన్నలకు అండగా నిలుద్దాం. తెలంగాణ ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది.

# ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన డా. విశారదన్ మహారాజు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజు ముఖ్య అతిథిగా హాజరై నూతన జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమాన హక్కులు మరియు రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ధర్మ సమాజ్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, మలిగి యాదయ్య, బాబు రావ్ నాయక్,ధర్మ సమాజ్ పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎల్లయ్య, జగన్, వంశీ, రవి,వినోద్,సుధాకర్,లింగయన్,సైదులు,శేఖర్,మహేశ్, తదితర నాయకులు పాల్గొన్నారు.పార్టీ నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేద కుటుంబానికి పెద్దన్నలా ఎంపీ రఘురాం రెడ్డి.. సూరపాక కృష్ణకు వైద్యసాయం

రూ.75 వేల విలువైన ఎల్ఓసీ మంజూరు.. నిమ్స్‌లో శస్త్రచికిత్సకు తక్షణ చర్యలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 7 : ఆపదలో ఉన్న పేద కుటుంబానికి పెద్దన్నలా అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్నారు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన సూరపాక కృష్ణ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చేతికి శస్త్రచికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న ఎంపీ వెంటనే స్పందించి వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు.కృష్ణకు నిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స అవసరమని కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన రఘురాం రెడ్డి నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు రూ.75 వేల విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ఓసీ కాపీని మల్లెల నాగేశ్వరరావు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో తమకు అండగా నిలిచి, చికిత్సకు సహాయం అందించిన ఎంపీ రఘురాం రెడ్డికి కృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు ఏ కష్టం వచ్చినా స్పందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు చొరవ చూపుతున్న ఎంపీ రఘురాం రెడ్డి సేవలను స్థానికులు అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

# తల్లి పాలే శిశువుకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ

పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



వాజేడు,లోకల్ గైడ్ :- పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పేరూరు గ్రామపంచాయతీ పరిధిలోని పేరూరు 2 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలను అందించాలని వైద్య సిబ్బంది సూచించారు.శిశువు జన్మించిన ఒక గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం ఎంతో ముఖ్యమని, మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వైద్యులు తెలిపారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే రక్షణ పదార్థాలు సహజంగా ఉంటాయని వివరించారు.

## తల్లిపాల వల్ల ప్రయోజనాలు

- శిశువుకు అవసరమైన సంపూర్ణ పోషకాహారం లభిస్తుంది.- శిశువులో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.- విరేచనాలు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వంటి అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.- శిశువు మెదడు మరియు శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుంది.- తల్లికి ప్రసవానంతరం త్వరగా కోలుకోవడంలో సహాయపడుతుంది.- తల్లి--బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుంది.ముఖ్యంగా: శిశువు పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు చిక్కటి పాలను (ముర్రుపాలు/కొలస్ట్రం) తప్పనిసరిగా బిడ్డకు ఇవ్వాలి. ఇది శిశువుకు తొలి సహజ టీకా వంటిది. తేనె, నీరు, గ్లూకోజ్ నీరు లేదా ఇతర ఆహార పదార్థాలను మొదటి ఆరు నెలల్లో ఇవ్వకూడదు.తల్లులు, కుటుంబ సభ్యులు తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించుకుని, శిశువుకు తల్లిపాలను అందించడంలో తల్లికి సహకరించాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ వేణుగోపాలకృష్ణ, హెచ్.ఏ శకుంతల, హెచ్.ఏ శ్రీను అంగన్వాడీ టీచర్ శివరాజ్యం, చిలకమ్మా, రమాదేవి, కళావతి, సుప్రియ మరియు ఆశా కార్యకర్తలు గర్భవతులు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు

# సన్న వరి రైతులకు అలర్ట్.. ఆన్‌లైన్ నమోదు గడువు ఆగస్టు 10

బోనస్ కావాలంటే తప్పనిసరిగా ఆన్‌లైన్ నమోదు చేయించుకోండి : వ్యవసాయ శాఖ అధికారి మంజు మహేష్



ములుగు జిల్లా, కొన్నాయిగూడెం : లోకల్ గైడ్ న్యూస్ : వ్యవసాయ శాఖ అధికారి మంజు మహేష్ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలంలోని రైతులకు ముఖ్యమైన సూచన విడుదలైంది. వ్యవసాయ శాఖ ద్వారా ఎంపిక చేసిన 7 సన్న వరి రకాల విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ నమోదుకు చివరి తేదీ 10 ఆగష్టు 2026 అని పేర్కొన్నారు. రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్దకు వెళ్లి ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ పుస్తకంతో ఆన్‌లైన్ నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. గడువులోగా నమోదు చేయించుకోని రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందించే బోనస్ పొందే అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అందువల్ల అర్హులైన రైతులందరూ ఆలస్యం చేయకుండా ఆగస్టు 10లోపు నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోరింది.

# పౌష్టికాహారానికి తొలి అడుగు.. గేట్ కారేపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారికి ఘనంగా అన్నప్రాసన




ఖమ్మం జిల్లా,కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 7 : గేట్ కారేపల్లి అంగన్వాడీ కేంద్రంలో వెలుగు స్వప్న--సురేష్ దంపతుల కుమారుడి అన్నప్రాసన వేడుకను ఘనంగా నిర్వహించారు. గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య చేతుల మీదుగా చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి, చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో సందడి వాతావరణం నెలకొంది.చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తొలి దశ నుంచే పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని సర్పంచ్ పూసం ఎల్లయ్య తెలిపారు. ఆరు నెలల వయస్సు పూర్తయిన అనంతరం తల్లిపాలతో పాటు వయస్సుకు అనుగుణంగా పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ ఎంతో అవసరమన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల బరువు, ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన పోషకాహారం అందించడంలో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. అనూష, పాలకవర్గ సభ్యులు భూక్యా రమేష్, మూడు శ్రీను పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అంగన్వాడీ టీచర్లు ఇల్లంగి విజయకుమారి, భూక్యా లక్ష్మి, సోమందుల నాగమణి, ఆయాలు భూక్యా నందిని, సైయాద్. మహిముద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అలాగే గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు పాల్గొని అన్నప్రాసన వేడుకను తిలకించారు. ఈ సందర్భంగా చిన్నారికి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కూడిన భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది ఆశీర్వాదాలు అందించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణపై తల్లులకు పలు సూచనలు చేసి అవగాహన కల్పించారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు పంచాయతీ ప్రణాళికలే కీలకం : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

ప్రతి మండలం రెండు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు ప్రాధాన్యం

కొత్తగూడెం : లోకల్ గైడ్ (జిల్లా బ్యూరో) :2026--27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా, మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డీ జీ ఎస్) అమలుకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యాచరణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి మండలం 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో రెండు లక్ష్యాలను ప్రాధాన్యత అంశాలుగా ఎంపిక చేసి, వాటికి అనుగుణంగా కనీసం 25 శాతం ప్రాజెక్టు ఆధారిత కార్యక్రమాలను మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో తప్పనిసరిగా చేర్చాలని సూచించారు. గ్రామాల అవసరాలు, స్థానిక పరిస్థితులు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, తాగునీరు, పారిశుధ్యం, మహిళా సాధికారత, పచ్చదనం, సామాజిక న్యాయం, సుపరిపాలన వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామీణ పర్యాటకం, ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు, విలువ ఆధారిత వ్యవసాయం, పశుసంవర్ధక అభివృద్ధి, సేంద్రీయ వ్యవసాయం, గ్రామ ఉత్పత్తుల బ్రాండింగ్, జియో ట్యాగింగ్, మహిళా స్వయం సహాయక సంఘాల ఆదాయ వృద్ధి కార్యక్రమాలను ప్రణాళికల్లో చేర్చాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఫండ్ కన్వర్జెన్స్ ద్వారా గ్రామాల సమగ్రాభివృద్ధికి కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా ప్రణాళిక అధికారి సునీత, జిల్లా పంచాయతీ అధికారి అనూష, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07 (లోకల్ గైడ్) చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ లోని శ్రీ శ్రీనివాస చేనేత సొసైటీ వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చేనేత కార్మికులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, చేనేత సొసైటీ కంపౌండ్ వాల్ కు రూ.10 లక్షలు, పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ పూర్తి స్థాయి నిర్మాణా పనులకు రూ.5 లక్షలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. స్థానిక చేనేత సొసైటీ బకాయిల మాఫీ కోసం చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి పూర్తిస్థాయిలో తనను వినియోగించుకోవాలని కోరారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్, కమీషనర్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, డైరెక్టర్ సామల యమున హరికృష్ణ, చేనేత సొసైటీ అధ్యక్షురాలు గోలి పద్మ శ్రీనివాస్, కౌన్సిలర్ గాదాసు మంజుల రవి, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మేరుగు యాదగిరి, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండ మురళి, పోపా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, తుమ్మ రాములు, పల్లా సురేష్, కుమార్ కిషోర్, గోరె మియా, కామని వెంకట రమణ, ఎలిగేటి రమేష్, ఎల్లె రాజు, సామల రాకేష్, లతో పాటు పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# నాణ్యతతో సమాచారం పక్కాగా సేకరించాలి రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి

జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ సమాచార సేకరణపై కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 07 : జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పన కోసం ఫీల్డ్ ఫంక్షనరీలు క్షేత్రస్థాయిలో నాణ్యతతో సమాచారం పక్కాగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి సూచించారు. జనగణన--2027కు సంబంధించిన సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పన విషయమై ఆమె శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపొందించేందుకు విద్యా, వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం, రవాణా , కమ్యూనికేషన్, బ్యాంకింగ్, రుణ సదుపాయాలు, విద్యుత్, ఇంధన వనరులు, భూమి, సాగునీటి వినియోగం, వ్యవసాయం, తయారీ చేతివృత్తులు, గ్రామానికి సంబంధించిన ముఖ్యమైన ప్రత్యేక అంశాలు, పరిశీలనలు వంటి తొమ్మిది ప్రధాన అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఖచ్చితత్వంతో అందించేలా చూడాలన్నారు. అదేవిధంగా టౌన్ డైరెక్టరీ షెడ్యూల్ ను ఛార్జ్ ఆఫీసర్లచే(మున్సిపల్ కమిషనర్) నియమించబడిన అధికారుల ద్వారా పట్టణ పౌర, పరిశ్రమలు, సామాజిక సదుపాయాలు, మురికివాడలకు సంబంధించిన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారాన్ని సేకరించి ఛార్జ్ ఆఫీసర్లకు అందించాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల సమాచారాన్ని ఛార్జ్ ఆఫీసర్లు డీసీహెచ్ బీ పోర్టల్, మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగించి సమాచారాన్ని నాణ్యతతో నమోదు చేయాలన్నారు. విలేజ్ డైరెక్టరీ సమాచారాన్ని 31.12.2025ను ప్రామాణిక తేదీగా తీసుకుని, రెవెన్యూ గ్రామాల వారీగా మొబైల్ అప్లికేషన్ లో సేకరించాలని సూచించారు. ఈ సమాచార సేకరణ ప్రక్రియ 10.08.2026 నుండి 08.09.2026 వరకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి వెల్లడించారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, విధానాల అమలు, పరిశోధనలు, పరిపాలనా అవసరాలకు డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ఒక ముఖ్యమైన ఆధార గ్రంథంగా ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా సమాచారాన్ని సేకరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, సీ.పీ.ఓ కిషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కారేపల్లి ప్రజల సమస్యలపై పాలకవర్గం వెంటనే స్పందించాలి

రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, పారిశుధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: సీపీఎం డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి



ఖమ్మం జిల్లా,కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 6 : మండల కేంద్రం కారేపల్లిలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారంలో స్థానిక పాలకవర్గం నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆమె కోరారు.గురువారం కారేపల్లిలో సీపీఎం గ్రామ శాఖ సమావేశం సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మాట్లాడిన ఉమావతి, కారేపల్లిలో రోడ్లు అధ్వాన్నంగా మారడం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, వీధిలైట్లు పనిచేయకపోవడం, విద్యుత్ కోతలు, మంచినీటి సమస్యలు, పారిశుధ్య లోపాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.స్థానిక సినిమా హాల్, పాత బీడీ సెంటర్, ఇమ్మడి బజార్ ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతూ ఉండటం వల్ల ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టి స్థానికంగా శాశ్వత లైన్‌మ్యాన్‌ను నియమించాలని, తరచూ ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాలకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు బస్టాండ్ సెంటర్‌లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. అలాగే నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నివాస ప్రాంతాల మధ్య ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు నిల్వ నీటిని తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని ఉమావతి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఎం శాఖ కార్యదర్శి అన్నారపు కృష్ణ, నాయకులు ముండ్ల ఏకాంబరం, ఇల్లంగి పిచ్చయ్య, పాసిని నాగేశ్వరరావు, షేక్ బందేలు, రాయల్ల సీతారాములు, మహమ్మద్ పాషా, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో గోరింటాకు ప్రాముఖ్యత కార్యక్రమం

## కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో "గోరింటాకు ప్రాముఖ్యత" కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని గోరింటాకు భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని, సంప్రదాయ విలువలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గోరింటాకు ఆరోగ్యపరంగానూ ప్రయోజనకరమని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ఉత్సాహంగా గోరింటాకు అలంకరించుకోగా, విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు, డాక్టర్ శ్రీదేవి, శ్రీలత, సాంస్కృతిక కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంత సారంగం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,తనపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంత సారంగం అన్నారు. ఓకుటుంబానికి చెందిన ఇద్దరు భార్యాభర్తలు తనపై ఆరోపణలు చేశారని వాళ్లకు ప్రభుత్వం కేటాయించిన భూములు కాకుండా ఎక్కువ మొత్తంలో ఆక్రమించుకొని అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ డాక్యుమెంట్లతో అమ్ముకొని ఇప్పుడు తమపై ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ ఎదుగుదలను చూడలేకనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన వాపోయారు.

# ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్): వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు అందుతున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడేళ్లలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని ఉజ్వల కనెక్షన్లు ఇచ్చారు.? పేద కుటుంబాలు గ్యాస్ సిలిండర్లను నిరంతరం వినియోగించేలా రీఫిల్ ధరలను అందుబాటులో ఉంచేందుకు కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు.ఈమేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2026 జూలై 1 నాటికి 1.22 లక్షల ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు. 2023-24లో 2,928, 2024-25లో 84, 2025-26లో 2,835 కనెక్షన్లు మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. జిల్లాల వారీగా జనగామలో 1,825, హనుమకొండలో 1,359, వరంగల్‌లో 760, జయశంకర్ భూపాలపల్లిలో 1,903 కనెక్షన్లు గత మూడేళ్లలో విడుదలైనట్లు వివరించింది.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, పేద మహిళల జీవన నాణ్యతను మెరుగుపర్చేందుకు ఉజ్వల పథకం ఎంత కీలకమైనా, కనెక్షన్ ఇచ్చినంత మాత్రాన లక్ష్యం నెరవేరినట్లు కాదని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్‌ను క్రమం తప్పకుండా రీఫిల్ చేసుకునే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఇంకా అర్హులైన కుటుంబాలు మిగలకుండా ఉజ్వల కనెక్షన్లు ఇవ్వాలని, రీఫిల్ సబ్సిడీని కొనసాగించడంతో పాటు అవసరమైతే మరింత పెంచాలని కేంద్రాన్ని కోరారు.

# విద్యార్థి మృతికి ప్రభుత్వ మే బాధ్యత వహించాలి

## జిల్లా కేంద్రంలో ఆస్పత్రి లేక పోవడంతోనే విద్యా ర్థి మృతి

కుటుంబాన్ని ఆదుకో వాలి

బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావునామాజీ




నారాయణపేట ఆగస్టు 7: నారాయణపేట మండల ఏక్లాస్పూర్ ప్రభుత్వ పాఠ శాలల్లో పాముకాటుకు మృతి చెందిన 3తరగతి చదువుతున్న రంజిత్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ డిమాండ్ చేశారు.స్థానిక అప్పంపల్లి జిల్లా ప్రభుత్వ మెడికల్ ఆసుపత్రి లో సరైన చికిత్స అందక వైద్యుల నిర్లక్ష్యం వల్ల చనిపోవడం ఎంతో దిగ్భ్రాంతి కలిగించిందన్నా రు.శుక్రవారం నారాయణ పేట జిల్లా బిజెపి అధ్య క్షుడు సత్య యాదవ్ ఏక్లాస్ పుర్ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకు లు సాయి బన్న, మీడియా కన్వీనర్ కిరణ్ దగే ముఖ్య నాయకులతో కలిసి విద్యార్థి భౌతికకాయాన్ని నారాయణపేట లో ఉన్న పోస్టుమార్టం సెంటర్ లో సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.విద్యార్థి తండ్రిని కుటుంబ సభ్యుల ను పరామర్శించారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడంతో సరైన సమయంలో చికిత్స అంద కపోవడం వల్లే విద్యార్థి మృతి చెందాడని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహిం చాలని డిమాండ్ చేశా రు.అప్పక్ పల్లిలో ఉన్న జిల్లా ఆస్పత్రిలోనూ విద్యా ర్థికి సకాలంలో చికిత్స అందించక పోవడంతో మృతి చెందాడని ఇది డాక్ట ర్ల నిర్లక్షమని అన్నారు. ప్రభు త్వ నిర్లక్ష్యంతో చని పోయిన ఆ విద్యార్థి కుటుం బానికి ప్రభుత్వం పదిలక్షల ఎక్సగ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాం డ్ చేశారు. అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకోసం వారి ఆరోగ్యంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తిరిగి ప్రారంభిం చకపోతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

# నారాయణపేట చేనేతకు దేశ, విదేశాల్లో విశేష ఆదరణ

## చేనేత సంప్రదాయాన్ని భావితరాలకుఅందించాలి.

యువత ఆధునిక మార్కెటింగ్,ఈ-కామర్స్ అవకాశాలనుసద్వినియోగం చేసుకోవాలి.

జాతీయ చేనేత దినోత్స వ వేడుకల్లో జిల్లాకలెక్టర్ పిలుపు



నారాయణపేట ఆగస్టు 7:నారాయణపేట జిల్లా అంటే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన జీఐ ట్యాగ్ కలిగిన నారాయణపేట చేనేత చీర లేనని జిల్లా కలెక్టర్ ప్రియాం క అన్నారు. చేనేత వృత్తి జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని, ఈ గొప్ప సంప్రదాయాన్ని భావిత రాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొ న్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించు కుని నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని చేనేత కార్మికులకు శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తాను బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం నారాయ ణపేట, కోటకొండ, జాజా పూర్ తదితర ప్రాంతాల్లోని చేనేత కుటుంబాలను సంద ర్శించి వారి పనితీరును స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. చేనేత కార్మికుల ప్రతిభ, నైపుణ్యం అభినం దనీయమని, వారు తయా రు చేసిన చీరలను తాను కూడా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.చేనేత రంగా నికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అండగా ఉంటుం దని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం చేనేత రంగం పలు సవాళ్లనుఎదుర్కొంటున్నప్పటికీ, నారాయణపేట చేనేత ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో విశేష ఆదరణ ఉందన్నారు.ఇండోనేషియా, మలేషియా తదితర దేశా ల నుంచి ఆన్‌లైన్ ద్వారా నారాయణపేట చీరలకు ఆర్డర్లు వస్తున్నాయని పేర్కొన్నారు.ఈ అవకాశా లను మరింత విస్తరించేం దుకు మార్కెటింగ్, ఈ-కామర్స్ వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలనిసూచించారు.చేనేత కుటుంబాల యువతను గుర్తించి వెబ్ సైట్ నిర్వహణ, ఫోటోగ్రఫీ, సోషల్ మీడియా మార్కె టింగ్, డిజిటల్ విక్రయాలపై ప్రత్యేక శిక్షణ అందించేం దుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందు కోసం హైదరాబాద్, మధురై తదితర ప్రాంతాలకు శిక్షణ కోసం పంపించే ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడిం చారు.మహిళా సంఘాల భాగస్వామ్యంతో మార్కె టింగ్‌కు ప్రాధాన్యంమహిళా సంఘాల ద్వారా ఉత్తమ చేనేత ఉత్పత్తు లను ఎంపిక చేసి ఆన్‌లైన్ విక్రయాలకు ప్రోత్సహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో చేనేత కార్మికులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుం టామని చెప్పారు.ఆధునిక చేనేత కేంద్రం త్వరలో ప్రారంభంనారాయణపేటలో ఏర్పా టు చేసిన ఆధునిక చేనేత కేంద్రంలో మగ్గాలు, కుట్టు యంత్రాలు, డైయింగ్ యూనిట్లు ఇప్పటికే సిద్ధం గా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రాన్ని త్వరలో ప్రారంభించి టెస్కో ఆధ్వర్యంలో నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. మహి ళా సంఘాల భాగస్వా మ్యంతో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి చేనేత ఉత్ప త్తులకు మరింత విస్తృత మార్కెట్ కల్పిస్తామని తెలిపారు.జీఐ ట్యాగ్‌తో నారాయణపేట చేనేతకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించిందని పేర్కొంటూ, ఈ వారసత్వా న్ని భావితరాలకు అందిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. దేశ, విదేశాల్లో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్ ద్వారా విక్రయాలను విస్తరించాలని సూచిం చారు. చేనేత కుటుంబాల యువతకు ప్రత్యేక శిక్షణతో పాటు మహిళా సంఘాల భాగస్వామ్యంతో మార్కె టింగ్ వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన ప్రభు త్వ పాఠశాలల విద్యార్థి నులకు జిల్లా కలెక్టర్ బహు మతులు అందజేశారు. అలాగే పలువురు సీనియర్ చేనేత కార్మికులను శాలు వాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీ ఏ పీడీ వెంకట్ రాములు, మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్య యాద వ్, వైస్ చైర్‌పర్సన్ మంజు ల, చేనేత జౌళి శాఖ సహా య సంచాలకులు ద్వారక్, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహి ళా సంఘాల సభ్యులు, చేనేత కార్మికులు, యువత పాల్గొన్నారు.

# కన్నీటి వేళ కదిలొచ్చిన స్నేహబంధం...

## రమేష్ కుటుంబానికి డాక్టర్ బాధవత్ రవి పరామర్శ




ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 7 : మాదారం గ్రామంలోనీ మిత్రుడు వంకుడోత్ రమేష్ తల్లి దశదిన కార్యక్రమానికి డాక్టర్ బాధావత్ రవి, గ్రామ సర్పంచ్ అజ్మీరా ఉమా



నరేష్‌తో పాటు చిన్ననాటి స్నేహితులు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటామని మిత్రులు భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో మిత్రుడికి తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచి కొనసాగుతున్న తమ స్నేహబంధాన్ని గుర్తు చేసుకుంటూ మిత్రులంతా కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అప్పటి అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. జీవితంలో ఎన్ని మార్పులు వచ్చినా చిన్ననాటి స్నేహం మాత్రం ఎప్పటికీ నిలిచిపోతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలుస్తూ, భవిష్యత్తులోనూ తమ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని మిత్రులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మిత్రబృందం మధ్య ఉన్న ఆత్మీయత, అనుబంధం మరోసారి ప్రతిబింబించింది.

# డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

## ఎంటిఓ. ఆర్.ఐ. విజ య్ భాస్కర్




నారాయణపేట ఆగస్టు 7: పోలీసు వాహన డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎం టి ఓ ఆర్ ఐ విజయ భాస్కర్ అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయ ణపేట జిల్లా ఎస్పీ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎం.టి.ఓ. ఆర్.ఐ. విజయ్ భాస్కర్ ఆధ్వ ర్యంలో జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆర్.ఐ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లకు కేటాయిం చిన పెట్రోలింగ్ వాహనా లను సమర్థవంతంగా వినియోగిస్తూ నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో తమకు కేటా యించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ నేరస్తుల కదలి కలపై నిఘా ఉంచాలని, నేరాల నివారణకు అప్రమ త్తంగా వ్యవహరించాలని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో సైరన్ విని యోగిస్తూ ప్రజల్లో భద్రతా భావన కల్పించాలని సూచించారు.వాహనాలకు ఏవైనా సాంకేతిక సమస్య లు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి డ్రైవర్ వాహనాల మెకానిజంపై పూర్తి అవగా హన కలిగి ఉండాలని చెప్పారు. విధుల్లో ఉన్న సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ తమకు కేటా యించిన వాహనాలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచ డంతో పాటు, నిర్ణీత వ్యవ ధిలో ఆయిల్ సర్వీసింగ్ తదితర నిర్వహణ పనులు చేపట్టాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో పై అధికారుల ఆదేశాల మేర కు వాహనాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చూసుకో వాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో నిబంధనలు పాటిస్తూ, సీట్ టర్న్బెల్ట్ యూనిఫాం ధరించాలని, ట్రాఫిక్ సైన్‌బోర్డులపై పూర్తి అవగాహన కలిగి ఉండా లని సూచించారు. మద్యం లేదా ఇతర మత్తు పదార్థా లు సేవించి వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడ రాదని హెచ్చరించారు.అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని మోటార్ వాహనాల నిర్వహణ, మెకానిజం, భద్రతా ప్రమా ణాలపై డ్రైవర్లకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు వాహన డ్రైవర్లు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి - అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్




నారాయణపేట ఆగస్టు 7:గిరిజనులు తమ హక్కు లు,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ అప్పుడే న్యాయం జరుగుతుందని అడిషనల్ జూనియర్ సివి ల్ జడ్జి కే.అవినాష్ అన్నా రు.నారాయణపేట జిల్లా న్యాయసేవా అధికార సంస్థ డి.ఎల్.ఎస్.ఏ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లామక్తల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా,గిరిజన ప్రాబ ల్య ప్రాంతాలలోని గిరిజన ప్రజల ప్రయోజనం కోసం , మేము నల్సా ( గిరిజన హక్కులపరిరక్షణ,అమలు ) పథకం , 2015 పై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడు తూ గిరిజన సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో డిఎల్ఎస్ఏ పాత్ర ప్రజల సంక్షేమం కోసం అనేక చట్టాలు, పథకాలు ఉన్నా యన్నారు. వాటి గురించి ప్రతి పౌరుడికి, ముఖ్యంగా గిరిజన, వెనుకబడిన ప్రాం తాల ప్రజలకు పూర్తి అవగా హన ఉండాలన్నారు. చట్టా ల గురించి తెలియకపోవ డం వల్ల చాలామంది తమ కు రావాల్సిన హక్కులు, సౌకర్యాలు పొందలేకపోతు న్నారు అని అన్నారు. గిరిజ నుల ప్రయోజనాల కోసం కేంద్ర న్యాయ సేవా అధికా ర సంస్థ నల్సా ద్వారా అనే క పథకాలు అమలవుతు న్నాయని తెలిపారు. వీటి తో పాటు వృద్ధుల పథకా లు, రైతు సంక్షేమ పథకా లు, కట్న నిషేధ చట్టం, చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ గురిం చి కూడా గ్రామస్తులకు వివ రించారు. వరికైనా చట్టపర మైన సమస్యలు ఉంటే భయపడకుండా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. పేదలు, గిరి జనులు, మహిళలు, దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా న్యాయ సహా యం అందిస్తామని చెప్పా రు. గిరిజన హక్కుల పరి రక్షణ ప్రాముఖ్యత రాజ్యాం గలో అందరికి ప్రధాన హక్కులు,మానవ హక్కు లు, పౌర హక్కులు, విని యోగదారుల హక్కులు, స్త్రీ హక్కులు, బాలల హక్కులు, వైకల్యం హక్కు లు, స్వేచ్ఛ హక్కు, సమా చార హక్కులు, సీనియర్ సిటిజన్ హక్కులు, ట్రాఫి కింగ్ హక్కులు, మహిళా హింస, మానవ హక్కులూ సమాన అవకాశాలు కల్పిం చిందన్ని అన్నారు. న్యాయ వాదులు మాట్లాడుతూప్రజలు చట్టాలపై అవగాహ న కలిగి ఉన్నప్పుడే ప్రజ లందరు తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, భూమి తాగదాలు,ఆస్తి తాగదాలు, సంక్షేమ పథకాలు, సామా జిక భద్రతా, వివిధ ప్రభుత్వ పథకాలు, అక్షరాస్యత, చట్టపరమైన అవగాహన, ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కు లు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వ హణ ఆడది ఆభాల కాదు ఆదిశక్తి, స్త్రీ పురుష ఆధి కృత, వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డిగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, వృద్ధుల సమస్య లు ఆర్థిక సమస్యలు, ఉపా ధి నష్టం, రైతు చట్టాలు విత్తనాల చట్టం, ఎరువులు పురుగుల మందు చట్టం, వినియోగ దారుల రక్షణ చట్టం, నిత్యావసరాలు సరుకుల చట్టం, దీనికి సంబంధించే డీలర్ గానీ ఇతరులు గానీ బండికి సంబంధించిన లైసెన్స్ ను కలిగి వుండాలన్నారు. లేదంటే చట్టం వారిని శిక్షిస్తుందన్నారు. ఆదాయ లోపం, ఆర్థిక అభద్రత వంటి సమస్యలు పెద్దల వేధింపుల సమస్యలు మొదలైన వాటికి సంబం ధించిన సమస్యలను వృద్ధు లు గౌరవంగా, భద్రతతో జీవించగలగాలి, దోపిడీ, మానసిక,శారీరక వేధింపు లకు ప్రయోజనాలపై అవ గాహన, న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవ గాహన, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవత్సరాల ఆదాయం కలిగిన బీసీలకు ఉచిత న్యాయ సేవలు అందుతా యన్నారు. ఆయా చట్టాలు హక్కుల పట్ల కార్మికులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించా రు. (14 సం॥రాల) లోపు బాల-బాలికలకు ఉచితంగా విద్యను అందించాలనీ మైనర్ (18 సం॥రాలలోపు బాల బాలికనులు ఏ వాహనాలు నడుపకూడదు అలా నడిపిస్తే పిల్లలకు కాకుండా ఆ బండి యజ మానికి శిక్ష పడుతుంది అన్నారు.పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షే మ పథకాల గురించి, ఆ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిం చడం.పథకాలకు దరఖాస్తు చేసుకోవడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించ డానికి ఉచిత న్యాయ సహా యాన్ని అందించడంజ రుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడటం, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయ డం గురించి తెలిపారు. మీకు ఎలాంటి అనుమానా స్పద కార్యకలాపాలు కని పిస్తే ప్రతి మహిళా, సీని యర్ సిటిజన్స్ తో ఉండ వలసిన హెల్ప్‌లైన్ నంబర్లు: 1098 - చైల్డ్ హెల్ప్‌లైన్ (24ఇ7), 181 - మహిళా హెల్ప్‌లైన్, 15100 - ఎం ఎ ఎల్ ఎస్ ఎ ఉచిత న్యాయ సహా యం, 112 - అత్యవసర సేవ టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రమేష్ కుమార్, పంచాయతి సెక్ర టరీ నిర్మల, సీనియర్ న్యాయవాదులు దత్తాత్రే య, ఆడేం శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, నరేదర్ సాగర్, క్రాంతి కుమార్ , పోలీస్ అధికారులు ఎస్ఐ రేవతి, సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ఐ యూ కె ఎస్ రాష్ట్ర కార్యదర్శి బి. రాము



నారాయణపేట ఆగస్టు 7:అమెరికాతో భారత్ కుదు ర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాల నీ, ఇది భారతప్రజానీకానికి వ్యతిరేకమని ఈ ఒప్పందా న్ని వెంటనే రద్దు చేసుకోవా లని ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి రాము, సీపీ ఎం జిల్లా కార్యదర్శి వెంక ట్రామి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రద్దు డిమాండ్ చేస్తూ ఈనెల 10న దేశవ్యాప్తంగా జరిగే నిరసనలు, జైలు బరో కార్యక్రమంలో అశేష కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమ గోడపత్రికను స్థానిక అంబేద్కర్ భవన్లో ఆవిష్కరించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ మోడీ అధికారం లోకి వచ్చిన తరువాత సామ్రా జ్య వాద అమెరికా ముందు సాగిలాపడి వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటు న్నారన్నారు.ఇలాంటి ఒప్పందాలు, కార్మిక వ్యతి రేక చట్టాలను వెతిరేకస్తూ ఈ నెల పదిన జరిగే జైలు బరో కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో , మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కె. కాశినాథ్, ఏ ఐ యూ కె ఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శి లు భగవంతు, యాదగిరి, వ్యవసాయ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిల య్య గౌడ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బల్ రాం, టీ యూ సి ఐ జిల్లా కార్య దర్శి బోయిన్ పల్లి రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకోవడమే కాకుండా ఉప సర్పంచ్‌పై భౌతిక దాడి-



ఇబ్రహీంపట్నం / యాచారం ఆగష్టు 7( లోకల్ గైడ్) రంగారెడ్డి జిల్లా యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తున్న ప్రజాప్రతినిధిపైనే కొందరు భౌతిక దాడికి దిగడం స్థానికంగా సంచలనం సృష్టించింది. గ్రామ ఉప సర్పంచ్ గౌర నాగరాజుపై స్థానికులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.ధర్మన్నగూడ గ్రామంలోని 8వ వార్డులో గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం సుమారు 35 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. స్థానికులు కొందరు కొంత వరకే రోడ్డు నిర్మాణం చేపట్టేలా నిర్ణయించినప్పటికీ, సదరు స్థలం మొత్తం తనదేనంటూ ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ విషయమై మాట్లాడేందుకు ఉప సర్పంచ్ గౌర నాగరాజు గ్రామానికి చెందిన కొందరు పెద్దలతో కలిసి శాంతియుతంగా చర్చించేందుకు వెళ్లారు. ఆ సమయంలో ముగ్గురు వ్యక్తులు అసభ్య పదజాలంతో దూషిస్తూ ఉప సర్పంచ్‌పై ఒక్కసారిగా దాడికి దిగారు.వార్డు అభివృద్ధి కోసం పదే పదే అడిగి సీసీ రోడ్డు మంజూరు చేయించాను. పెద్ద మనుషులతో కలిసి శాంతియుతంగా మాట్లాడటానికి వెళితే నాపై బూతులతో విరుచుకుపడ్డారు. నా చొక్కా చించివేసి, తీవ్రంగా కొట్టారు. ప్రజాస్వామ్యంలో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే ఎలా?"గౌర నాగరాజు, ధర్మన్నగూడ ఉప సర్పంచ్ కఠిన చర్యలకు డిమాండ్ ప్రజాసేవలో ఉన్న ఉప సర్పంచ్‌పై ఈ రీతిలో దాడికి పాల్పడటాన్ని ధర్మన్నగూడ గ్రామస్థులు, ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. బాధితుడు నాగరాజు ఇప్పటికే దీనిపై స్థానిక యాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, వార్డులో సీసీ రోడ్డు పనులను ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తి చేయాలని కోరారు.

## మధుసూదన్ రెడ్డి చొరవతో హైమాస్ట్ లైట్లు సొంత నిధులతో కాలనీకి వెలుగులు



కొత్తూర్ ఆగస్టు 07 (లోకల్ గ్రైడ్ )మల్లాపూర్ గ్రామం రెడ్డిపల్లెం కాలనీ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది.వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వార్డు సభ్యురాలు దానగరి స్వాతి రాజేష్ చొరవతో,ప్రజా సేవకు అంకితమైన మాజీ ఎంపీపీ పినింటి మధుసూదన్ రెడ్డి సొంత నిధులతో రెడ్డిపల్లెం కాలనీలో అధునాతన హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు.మల్లాపూర్ సర్పంచ్ నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్లను ప్రజలకు అంకితం చేశారు.ప్రజల అవసరాన్ని గుర్తించి.. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో అభివృద్ధి పనులకు చేయూతనివ్వడం మధుసూదన్ రెడ్డి సేవాభావానికి నిదర్శనమని స్థానికులు కొనియాడారు. కాలనీలో రాత్రివేళ వెలుగులు అందుబాటులోకి రావడంతో ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యం కలగనుంది.ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ.. అభివృద...

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా, సృజనాత్మకంగా నిర్వహించాలి: కలెక్టర్ కె. హైమావతి




సిద్దిపేట, ఆగస్టు 7(లోకల్ గైడ్): జిల్లాలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా, సాంప్రదాయబద్ధంగా, సృజనాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆగస్టు 15న సిద్దిపేట పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే వేడుకలకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.వేడుకలకు హాజరయ్యే అతిథులు, విద్యార్థులు, ప్రజలు, మీడియా ప్రతినిధులకు సౌకర్యవంతమైన సీటింగ్, తాగునీటి సదుపాయం కల్పించాలని, ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు పంపించాలని ఆదేశించారు. పోలీస్ పరేడ్, ముఖ్య అతిథి ప్రసంగం, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలను ప్రతిబింబించే శాఖల శకటాల ప్రదర్శన, స్టాళ్ల ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.విద్యార్థులతో దేశభక్తి, సాంప్రదాయ పాటలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, మున్సిపాలిటీ ద్వారా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకల్లో అధిక సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొనేలా ప్రచారం నిర్వహించాలని, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, డీఆర్వో నాగరాజమ్మ, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది: మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు



సిద్దిపేట, ఆగస్టు 7(లోకల్ గైడ్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేనేత కార్మికులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు ఆరోపించారు. చేనేత కార్మిక దినోత్సవాన్ని కూడా ప్రభుత్వం తూతూ మంత్రంగా నిర్వహిస్తోందని విమర్శించారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమంలో రాజనర్సు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుండు భూపేష్‌తో కలిసి పలువురు చేనేత కార్మికులను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ, చేనేత కార్మికులు నూలుపోగు తయారు చేసి వస్త్రాలను నేస్తేనే సమాజం దుస్తులు ధరించగలుగుతోందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు.గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా చేనేత కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని, లేకుంటే వారి ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.మాజీ మంత్రి హరీష్ రావు తన క్యాంపు కార్యాలయంలో చేనేత కార్మికులను సన్మానించడం పట్ల చేనేత కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిప్ప ప్రభాకర్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం




నారాయణపేట ఆగస్టు 7: అమరచింత చేనేత సహ కార సంఘం నూతన పాల క వర్గం ఆధ్వర్యంలో శు క్ర వారం జాతీయ చేనేత దినో త్సవాన్ని ఘనంగా నిర్వ హించారు.12వ జాతీయ చేనేత దినోత్సవం సంద ర్భంగా అమరచింత చేనేత సహకార సంఘం అధ్యక్షు డు తిరుమల రఘురాం ఆధ్వర్యంలో నూతన పాల క వర్గ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు, చేనేత కార్మికులతో కలిసి పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ చేనేత కార్మికుల ర్యాలీ నిర్వహించారు.అనంతరం అమరచింత బస్టాండ్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి అధ్యక్షుడు తిరుమల రఘు రాం, ఉపాధ్యక్షుడు పారు పల్లి గోవర్ధన్, ప్రధాన కార్య దర్శి మేర్వ అనిల్, కోశాధి కారి మ్యాడమ్ కృష్ణయ్య పూలమాలలు సమర్పించి ఘనంగానివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోటకొండ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు పగడా కుల శ్రీనివాసులు హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వయోవృద్ధులైన చేనేత కార్మికులను నూతన పాలక వర్గం ఘనంగా సన్మానిం చింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుమల రఘు రాం మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమం, అభి వృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని, సంఘాన్ని మరింత బలోపేతం చేసేం దుకు అందరి సహకారంతో పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన పాలక వర్గ సభ్యులు, కార్య వర్గ సభ్యులు, డైరెక్టర్లు, చేనేత కార్మికులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎక్లాస్‌పూర్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

### విద్యార్థి మృతి అత్యం త దురదృష్టకరం.

### బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.



నారాయణపేట ఆగస్టు 7:నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ మం డల పరిషత్ ప్రాథమికోన్న త పాఠశాలను శు క్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక సందర్శించారు. ఈ నెల 6వ తేదీన ఆ పాఠశాలలో మూడో తరగతి విద్యార్థి రంజిత్ పాముకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందిన దురదృ ష్టకర ఘటన నేపథ్యంలో కలెక్టర్ పాఠశాలను సంద ర్శించి, విద్యార్థి పాముకా టుకు గురైన తరగతి గది, కిటికీలు, పాఠశాల పరిస రాలను ప్రత్యక్షంగా పరిశీ లించారు.ఈ సందర్భంగా విద్యార్థి మృతి పట్ల కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబా నికి ప్రభుత్వం అన్ని విధా లా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మన జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వారికి ప్రభుత్వం అవసర మైన మౌలిక వసతులు, విద్యా సదుపాయాలను కల్పిస్తోందని తెలిపారు. అయినప్పటికీ ఎక్లాస్‌పూర్ పాఠశాలలో జరిగిన ఈ ఘటన అత్యంత బాధాక రమని విచారం వ్యక్తం చేశా రు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపడతామ ని స్పష్టం చేశారు. పాఠశా లను సమగ్రంగా పరిశీలిం చి, అవసరమైన మరమ్మ తులు, అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని ఇంజినీ రింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాఠ శాల వెనుక భాగంలో ఉన్న పొదలు, చెట్లు, కొండ ప్రాంతాలను పూర్తిగా శుభ్ర పరిచి, విద్యార్థుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రత్యేక ఆర్థిక సహా యం అందేలా ఇప్పటికే సంబంధిత ప్రతిపాదనలు పంపించామని, అర్హత మేర కు త్వరితగతిన సహాయం అందించేలా చర్యలు తీసు కుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.అదేవిధంగా స్థాని క ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌తో సమన్వయం చేసుకొని పాఠశాలలో టాయిలెట్లు, బాత్ రూము లు, భద్రతా గోడలు, ఇతర మౌలిక వసతుల అభివృ ద్ధికి అవసరమైన పరిపా లనా అనుమతులను తక్ష ణమే మంజూరు చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు.విద్యార్థుల భద్ర తే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న కలె క్టర్, జిల్లాలోని అన్ని ప్రభు త్వ పాఠశాలలను సమ గ్రంగా సమీక్షించి, అవసర మైన చోట మరమ్మతులు, అభివృద్ధి పనులను వెంట నే చేపట్టి, ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుం టామని ఆమె వెల్లడించా రు.

## హుస్నాబాద్ నియోజకవర్గానికి భారీ వరం.. రోడ్లు, వంతెనల అభివృద్ధికి రూ.33.70 కోట్లు మంజూరు

### 28 అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతి.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు




హనుమకొండ, ఆగస్టు 7(లోకల్ గైడ్): హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామీణ రహదారులు, వంతెనలు, క్రాస్ డ్రైనేజ్ పనుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూ.33.70 కోట్లతో 28 అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ ప గ్రామీణాభివృద్ధి (రోడ్లు) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.425 (తేదీ: 06-08-2026)ను జారీ చేసింది.ఈ నిధులతో సిద్ధిపేట, హనుమకొండ, కరీంనగర్ జిల్లాల పరిధిలో వంతెనలు, క్రాస్ డ్రైనేజ్ పనులు, రిటైనింగ్ వాల్స్, హై లెవల్ బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్‌వేలు, స్లాబ్ కల్వర్టుల నిర్మాణం చేపట్టనున్నారు.సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో 15 అభివృద్ధి పనులకు రూ.15 కోట్లు కేటాయించగా, హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో 5 పనులకు రూ.7.70 కోట్లు, కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో 8 పనులకు రూ.11 కోట్లు మంజూరు చేశారు.ఈ పనులు పూర్తయిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.హుస్నాబాద్ నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సంబంధిత శాఖ మంత్రులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన కృషితో ఈ నిధులు మంజూరయ్యాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు. గర్భిణీలు,తల్లులకు పండ్లు పంపిణీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రం హమాలీవాడలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి అవార్డు గ్రహీత,ప్రముఖ విద్యావేత్త గుండేటి యోగీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హాజరై తల్లి పాల ఆవశ్యకత,తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి,బిడ్డకు చేకూరే ప్రయోజనాలను వివరించారు.శిశు జన్మించిన మొదటి గంటలోనే తల్లి ముర్రుపాలు అందించాలని,6నెలల వరకు తప్పనిసరిగా తల్లి పాలు ఇస్తు పిల్లల వైద్యుల సలహా మేరకు 2సంవత్సరాల వరకు కొనసాగించాలని అన్నారు.తల్లి పాలు బిడ్డకు ఆరోగ్య ప్రధాయినిగా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది అన్నారు.అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్,ఊబకాయం,టైప్ టు డయాబెటిక్ లాంటి వ్యాధులు రాకుండా రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా క్లబ్ సెక్రెటరీ చెట్ల రామయ్య పుట్టినరోజు పురస్కరించుకుని గర్భిణీలకు,తల్లులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ రాజు పటేల్,క్లబ్ క్యాబినెట్ మెంబర్స్ ఐ తిరుపతి,సిహెచ్ హన్మంతరావు,సభ్యులు నరోత్తమరావు అంగన్వాడీ టీచర్ రమాదేవి,హమాలివాడలోని తల్లులు,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి సేవలు అధ్వాన్నం.. వెంటనే మెరుగుపర్చాలి: మాజీ మంత్రి హరీష్ రావు

### ఆరోగ్యశ్రీ బకాయిల విడుదల, ఖాళీ వైద్యుల పోస్టుల భర్తీ, ఎంఆర్ఐ సేవలు ప్రారంభించాలని డిమాండ్




సిద్దిపేట, ఆగస్టు 7(లోకల్ గైడ్): సిద్దిపేట ప్రభుత్వ 300 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు గత రెండేళ్లుగా క్షీణించాయని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ సమావేశంలో ఆయన ఆసుపత్రి సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.గతంలో సిద్దిపేటతో పాటు నాలుగు జిల్లాల ప్రజలకు ఆదర్శంగా నిలిచిన ఈ ఆసుపత్రి ప్రస్తుతం అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. రెండేళ్లుగా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల కాకపోవడం వల్ల వైద్య సేవలపై ప్రభావం పడిందని, వెంటనే బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆసుపత్రిలో 136 మంది వైద్యుల పోస్టులకు గాను కేవలం 74 మంది మాత్రమే పనిచేస్తున్నారని, 62 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, గైనకాలజీ, పల్మనాలజీ, ఆప్థమాలజీ, డెర్మటాలజీ తదితర విభాగాల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరతతో అత్యవసర రోగులను హైదరాబాద్‌కు రిఫర్ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని అన్నారు.గతంలో రూ.18 కోట్లతో మంజూరైన ఎంఆర్ఐ స్కాన్ ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన హరీష్ రావు, వెంటనే టెండర్లు పూర్తి చేసి సేవలను ప్రారంభించాలని కోరారు. అలాగే సిటీ స్కాన్, ఎక్స్‌రే ఫిల్మ్‌లు రోగులకు అందించడం లేదని, మందులు, కుట్ల దారం వంటి ప్రాథమిక అవసరాల కోసం కూడా బయట కొనాల్సి వస్తోందని విమర్శించారు.రోగులకు ఆహారం సమయానికి అందడం లేదని, శానిటేషన్, పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు ఉన్నాయని, ప్రభుత్వ అంబులెన్స్ సేవలను సమర్థంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. రక్త పరీక్షల నివేదికలు ఆలస్యంగా వస్తుండటంతో రోగులు పలుమార్లు ఆసుపత్రికి రావాల్సి వస్తోందని చెప్పారు.క్యాన్సర్ చికిత్స, వృద్ధుల సేవలు, ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు, నార్మల్ డెలివరీలు, డయాలసిస్ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం పెరిగేలా అధికారులు నిరంతర పర్యవేక్షణతో సేవలను మెరుగుపరచాలని హరీష్ రావు కోరారు.

## 2047 లక్ష్యాలకు యువత--పరిశోధన--ఆవిష్కరణలే చోదకశక్తి.

### ప్రభుత్వ విద్య, వైద్యాన్ని బలోపేతం చేయడం ద్వారానే అసలైన లక్ష్యాలను చేరుకోవచ్చు.

### గ్రామీణ భారతం అప్పుల ఊబి నుంచి బయటపడాలి.

### ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు స్వయం సమృద్ధి సాధించాలి.

### పరిశోధన, ఆవిష్కరణలకు విశ్వవిద్యాలయాలు కేంద్రాలుగా ఎదగాలి.

### కన్హా శాంతి వనంలో "విజన్ ఇండియా--2047: ఇంటిగ్రేటింగ్ సైన్స్, ఇన్నోవేషన్ అండ్ యూత్ ఎంపవర్మెంట్" సదస్సులో మంత్రి జూపల్లి కృష్ణారావు.




రంగారెడ్డి జిల్లా బ్యూరో , ఆగస్టు 7 ( లోకల్ గైడ్ ): స్వాతంత్ర్య శతాబ్ది నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన, స్వావలంబన కలిగిన విజ్ఞాన దేశంగా తీర్చిదిద్దడంలో యువత శాస్త్ర విజ్ఞానం, ఆవిష్కరణలే ప్రధాన చోదక శక్తులని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.పాలమూరు విశ్వవిద్యాలయం - భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న "విజన్ ఇండియా--2047: ఇంటిగ్రేటింగ్ సైన్స్, ఇన్నోవేషన్ అండ్ యూత్ ఎంపవర్మెంట్" రెండు రోజుల జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్ర్య శతాబ్ది నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలంటే శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలు, యువశక్తి సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు (ఏ ఐ ), డేటా సైన్స్, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్లు, పునరుత్పాదక ఇంధనం, అంతరిక్ష సాంకేతికత, స్టార్టప్‌లు వంటి రంగాలే భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను నిర్దేశిస్తాయన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో సమతుల్య, సుస్థిర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఇందుకోసం క్యూర్ , ప్యూర్, రేర్ మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి అనే నాలుగు అభివృద్ధి స్తంభాలపై ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇవి ప్రాంతీయ సమతుల్య అభివృద్ధి, వ్యవసాయ ప్రగతి, పారిశ్రామిక వృద్ధి, సామాజిక సమగ్రతకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఆర్థికాభివృద్ధి మాత్రమే సరిపోదని సమాజంలో ఆలోచనా విధానంలో కూడా మార్పు రావాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. గ్రామీణ భారతం ఇప్పటికీ అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. దేశంలో ఆశించిన స్థాయిలో అక్షరాస్యతను పెంచలేకపోయామని చెప్పారు కార్పొరేట్ విద్య, కార్పొరేట్ వైద్యం వైపు అధికంగా మొగ్గు చూపడం, సామాజిక అనుకరణలో భాగంగా వివాహాలు, ఇతర కుటుంబ వేడుకలను ఆడంబరంగా నిర్వహించడం వల్ల అనేక కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య, వైద్య సేవలను అందిస్తూ, వాటిని మరింత బలోపేతం చేయడం ద్వారానే వికసిత్ భారత్--2047, రైజింగ్ తెలంగాణ--2047 లక్ష్యాలను సాధించవచ్చని స్పష్టం చేశారు. సామాజిక రుగ్మతలపై ప్రజల్ని చైతన్యవంతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, త్వరలోనే ప్రభాత భేరి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయాలు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా పరిశోధన, ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తల తయారీ, సమాజాభివృద్ధికి కేంద్రాలుగా ఎదగాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం--విశ్వవిద్యాలయాలు--పరిశ్రమల మధ్య సమన్వయం బలోపేతమైతే యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన అవకాశాలు, ఉపాధి విస్తరిస్తాయని పేర్కొన్నారు.ఈ జాతీయ సదస్సులో జరిగే మేధోమథనం, చర్చలు దేశం, రాష్ట్రం నిర్దేశించుకున్న 2047 లక్ష్యాల సాధనకు ఉపయోగపడే ఆచరణాత్మక సూచనలను అందిస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# సాంస్కృతిక సారథిలో ఉపాధి అవకాశాలు కల్పించాలి

–టీపీసీసీ సాంస్కృతిక సేన విజ్ఞప్తి

–ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా 'పెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్న' పాట విడుదల



పెద్దపల్లి, ఆగస్టు 7:(లోకల్ గైడ్ )తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆట, పాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులకు 'సాంస్కృతిక సారథి'లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సాంస్కృతిక సేన పెద్దపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు పిట్టల రమేష్ రచించి ఆలపించిన ' పెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్న ' అనే పాటను ఎమ్మెల్యే విజయరమణారావు ఆవిష్కరించారు. అనంతరం కళాకారుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన పిట్టల రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో గజ్జె కట్టి, పల్లెపల్లె తిరుగుతూ ధూం ధాం వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కళాకారులు విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారథిలో కేవలం 550 మంది కళాకారులకు మాత్రమే ఉద్యోగాలు కల్పించి, వేలాది మంది ఉద్యమ కళాకారులను విస్మరించిందని ఆరోపించారు. ఈ అంశంపై పలుమార్లు ప్రభుత్వానికి వినతులు సమర్పించినప్పటికీ ఎలాంటి న్యాయం జరగలేదని, దీంతో గత 12 సంవత్సరాలుగా అనేక మంది కళాకారులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఉద్యమ కళాకారులకు న్యాయం చేస్తూ సాంస్కృతిక సారథిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను తక్షణమే కల్పించాలని ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సాంస్కృతిక సేన పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్య, గౌరవ అధ్యక్షుడు బుర్రగడ్డ రవి, దాసరి శ్రీనివాస్, పెనుగొండ ఎల్లయ్య, పూసల రమణాచారి, కన్నూరి రాజయ్య, పోలవేణి శ్రీనివాస్, తాండ్ర మహేష్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# నేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి -- గాజుల శ్రీనివాస్

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వానికి పలు కీలక విజ్ఞప్తులు



ఆమనగల్లు, ఆగస్టు 7 (లోకల్ గైడ్):జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులు, పద్మశాలి కుల బాంధవులకు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఆమనగల్లు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి, చేనేత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం హైదరాబాద్ నాంపల్లి పీపుల్స్ ప్లాజాలో హ్యాండ్లూమ్స్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమానికి చేనేత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.చేనేత రంగం ప్రస్తుతం అనేక సమస్యలతో సతమతమవుతోందని పేర్కొన్న గాజుల శ్రీనివాస్, ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న 14 నెలల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలపై ఉన్న క్యాష్ క్రెడిట్ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలకు ఆర్థిక బలోపేతం కల్పించాలని కోరారు.చేనేత కార్మికులు నేసిన చీరలను టెస్కో ద్వారా విస్తృతంగా కొనుగోలు చేయాలని, చేనేత ఉత్పత్తులపై విధిస్తున్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికుడికి వృద్ధాప్య పింఛన్, ఇల్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు.చేనేత కార్మికులు కొనుగోలు చేసే నూలు, రంగులు, రసాయనాలపై 20 శాతం సబ్సిడీ అందించడంతో పాటు, బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చేనేత సహకార సంఘాల అధ్యక్షులకు పారితోషికం కల్పించి, మండల, మున్సిపల్ జనరల్ బాడీ సమావేశాల్లో తగిన ప్రోటోకాల్ గుర్తింపు ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా చేనేత కార్మికులకు ఆరోగ్య హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత కల్పించి, చేనేత రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని గాజుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. చేనేత పరిశ్రమను బలోపేతం చేయడం ద్వారా వేలాది కుటుంబాలకు జీవనోపాధి భద్రత కల్పించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# కాలువలు పూడిక తీయించిన కౌన్సిలర్.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత వార్డులలో కాలువల పూడిక తీయించారు.గత 5సంవత్సరాల నుండి చెత్తతో పేరుకుపోయిన మురికి కాలువలను జెసిబి తో పూడిక తీయించి మురికి నీరు నిలువకుండా పనులు పురమాయించారు.అదేవిధంగా వార్డులో సమస్య ఉన్న ప్రదేశాల్లో చెత్త,చెట్ల పొదలను,విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు,విద్యుత్ స్తంభాల చుట్టు,విద్యుత్ తీగల కింద ఉన్న చెట్లను,చెట్ల పొదలను,గల్లీలలో అడ్డుగా ఉన్న చెట్లను చెట్ల పొదలను,కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లను జెసిబి సాయంతో తొలగించారు.వార్డు ప్రజల సమస్యలు పరిష్కారానికి కౌన్సిలర్ చేసిన కృషి అభినందనీయమని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# సిద్దిపేటలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం..
# సీనియర్ నేత కార్మికులకు ఘన సన్మానం




సిద్దిపేట, ఆగస్టు 7(లోకల్ గైడ్): జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత నడక (హ్యాండ్‌లూమ్ వాక్) నిర్వహించడంతో పాటు చేనేత సహకార సంఘాల్లో పనిచేస్తున్న సీనియర్ నేత కార్మికులను శాలువాలు, ప్రశంసాపత్రాలతో సన్మానించారు.అదేవిధంగా జిల్లా స్థాయి వ్యాసరచన, ప్రసంగ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ, సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా చేనేత రంగం కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. చేనేతపై ఆధారపడి జీవించే కార్మికులు కష్టానికి తగిన ప్రతిఫలం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు, చేనేత శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మేనేజర్లు, నేత కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సంఘాల ప్రతినిధులు తమ సంఘాల అభివృద్ధి, చేనేత రంగ సమస్యలు, సంక్షేమ చర్యలపై అభిప్రాయాలు వెల్లడించారు.

# భారతదేశంలోని ప్రతిష్టాత్మక నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యురాలిగా డాక్టర్ బి. నిర్మల ఎంపిక



రాజేంద్రనగర్ ఆగస్టు 7, (లోకల్ గైడ్ ): వ్యవసాయ, వృక్ష శాస్త్రాల పరిశోధనలకు చేసిన విశేష కృషికి గుర్తింపుగా, ఐసీఏఆర్–ఎన్ఏఏఆర్ఎంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి. నిర్మల భారతదేశంలోని ప్రతిష్టాత్మక నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యురాలిగా ఎంపికయ్యారు. 1930లో స్థాపించబడిన ఎన్ఏఎస్ఐ భారతదేశపు అత్యంత పురాతన విజ్ఞాన అకాడమీ ఇది. విజ్ఞాన, సాంకేతిక రంగాలను ప్రోత్సహించడానికి శాస్త్రీయ సమాచార మార్పిడికి, పరిశోధనల వ్యాప్తికి ఒక జాతీయ వేదికను అందించడానికి వేదికయింది. భారత ప్రభుత్వ విజ్ఞాన ఒ సాంకేతిక శాఖ మద్దతుతో, ఎన్ఏఎస్ఐ శాస్త్రీయ చర్చలు, ప్రచురణలు, విజ్ఞాన–సమాజ కార్యక్రమాలను కూడా చేపడుతుందన్నారు. 2007 వ్యవసాయ పరిశోధన సేవా బ్యాచ్‌కు చెందిన డాక్టర్ నిర్మల గతంలో హైదరాబాద్‌లోని ఐసీఏఆర్––ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్‌లో పనిచేశారు. ఆమె 15 పరిశోధన ప్రాజెక్టులకు నాయకత్వం వహించడంతో పాటు భారతదేశంలోని ప్రధాన వరి పండించే ప్రాంతాలలో విస్తృతమైన క్షేత్ర పరిశోధనను చేపట్టారు. ఆమె చేసిన పాండిత్యపరమైన కృషిలో పీర్–రివ్యూడ్ జర్నల్స్‌లో ప్రచురితమైన 88 పరిశోధనా పత్రాలు, 23 సాంకేతిక వ్యాసాలు, 14 పుస్తకాలు, 33 పుస్తక అధ్యాయాలు, ఏడు సాంకేతిక బులెటిన్‌లు, 22 శిక్షణా మాన్యువల్‌లు ఉన్నాయి. సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తి కార్యక్రమాలకు ప్రధాన పరిశోధకురాలిగా ఆమె దేశవ్యాప్తంగా 12,468 క్షేత్రస్థాయి ప్రదర్శనలను సమన్వయం చేసి, మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని ప్రోత్సహించారు. రైతులు సాగు ఖర్చులను తగ్గించుకోవడంలో సహాయపడ్డారు. ఆమె 65 శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించి, 14 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్, ముగ్గురు డాక్టరేట్ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. డాక్టర్ నిర్మల ఉత్తమ పరిశోధనా పత్రానికి డాక్టర్ ఆర్. టి. దోషి అవార్డు, సొసైటీ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ నుండి యంగ్ సైంటిస్ట్ అవార్డు, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ నుండి ఫెలో/అసోసియేట్ ఫెలో గుర్తింపుతో సహా పలు గౌరవాలను అందుకున్నారు. ఆమె మొబిలైజేషన్ సొసైటీలో ఫెలోగా కూడా ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. నిర్మలను నార్మ్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# కోటకొండ పాఠశాలలో యువకులు శ్రమదానం




నారాయణపేట ఆగస్టు 7: నారాయణపేట మండలం ఏక్లాస్పూర్ గ్రామంలో మూడో తరగతి చదువుతున్న పిట్ల రంజిత్ కుమార్ పాముకాటుతో మృతి చెందడంతో అప్రమత్తమైన కోటకొండ యువకులు శుక్రవారం పి ఎం శ్రీ జిల్లా పరిష త్ పాఠశాల ఆవరణలో శ్రమదానంచేశారు.వర్షాకాలం క్రిమి కీటకాలు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పాఠశాల,ఇంటి పరిసరాలలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఉపాధ్యాలు పాఠశాల ఆవ రణంలో శుభ్రంగా ఉంచుకో వాలని కోటకొండ గ్రామం లోని యువకులు పిఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల సందర్శించి పాఠ శాల ఆవరణలో శ్రమదానం లో పాల్గొని అక్కడ గుంపు గా ఉన్నా పిచ్చి మొక్కలు, కంప చెట్లు, తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సునీ త, పి ఇ టి రమణ,గ్రామ యువకులు కావాలి వెంక టేష్, ఎడ్ల కుర్మయ్య, ఎరుకలి బాలస్వామి, దత్తు, పాఠశాల సిబ్బంది పెంట మ్మ .బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ప్రచార యాత్ర ను విజయవంతం చేయండి: పల్లె శేఖర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఆగస్టు 7, (లోకల్ గైడ్):కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన విధానాలకు నిరసనగా ఈనెల 6 నుండి 14 వరకు నిర్వహిస్తున్న సిపిఐ ప్రచార జాతను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని ఆయన అన్నారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి అనేక అంశాలపై మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ దేశవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నిన్న ప్రారంభమైన సీపీఐ ప్రచార జాత ఈ నెల 6 నుండి 14 వరకు కొనసాగుతుందనీ అన్నారు. ఈనెల 9వ తేదీన ఆదివారం ప్రచార జాత చౌటుప్పల్ పట్టణానికి వస్తున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, బద్దుల సుధాకర్, బోయిన యాదయ్య, టంగుటూరి రాములు, రోషనగారి అంజయ్య, కుంటి పాపయ్య, సింగపంగ బుచ్చయ్య, నీల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 7జడ్చర్ల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల, బాదేపల్లి నందు ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సి బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు మరియు పెండింగ్లో ఉన్న అన్ని బెనిఫిట్స్ ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి పెండింగ్లో ఉన్న అన్ని బకాయిలు మరియు ప్రయోజనాలను వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# భూభారతి, సాదాబైనామా దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

తహసిల్దార్లతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా

ఆలస్యంగా హాజరైన తహసిల్దార్లకు షోకాజ్ నోటీసులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 07 : భూభారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమీక్ష మందిరంలో శుక్రవారం ఆయన అన్ని మండలాల తహసిల్దార్లతో భూభారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు ఎన్ని అని ఆరా తీస్తూ, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన జరుపుతూ ఈ నెలాఖరులోగా అన్నింటిని పరిష్కరించాలని కలెక్టర్ గడువు విధించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణితో పాటు, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సీ.ఎం ప్రజావాణి కార్యక్రమాల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వెంటదివెంట అర్జీలను పరిష్కరిస్తూ, వివరాలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. పై అంశాలకు సంబంధించి నిర్ణీత నమూనాలో రోజువారీగా తనకు వివరాలు పంపాలని ఆదేశించారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికేట్ కోసం వచ్చిన దరఖాస్తులను కూడా సత్వరమే పరిశీలిస్తూ పరిష్కరించాలన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకుని ఈ నెల 17వ తేదీ లోపు అన్ని ఎఫ్.ఆర్.సి దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. కస్టం మిల్లింగ్ కోసం లేవీ ధాన్యం కేటాయించిన రైస్ మిల్లులను ప్రతి పక్షం రోజులకు ఒకసారి అయిన తప్పనిసరిగా సందర్శిస్తూ, ధాన్యం నిల్వలను పరిశీలించాలని తహసిల్దార్లను ఆదేశించారు. నూతన తహసిల్దార్ కార్యాలయాల నిర్మాణాల కోసం ఆయా మండలాలలో అవసరమైన స్థలాలను గుర్తిస్తూ, సమగ్ర వివరాలతో నివేదికలు పంపాలని సూచించారు.

## ఆలస్యంగా హాజరైన తహసిల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ

ఇదిలాఉండగా, సమీక్షా సమావేశానికి ఆలస్యంగా హాజరైన తహసిల్దార్లకు కలెక్టర్ భవేష్ మిశ్రా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నిర్ణీత సమయానికి కలెక్టర్ సమావేశ మందిరానికి చేరుకోగా, పలు మండలాల తహసిల్దార్లు గైర్హాజరు కావడాన్ని గమనించి వారి తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్ణీత సమయం అనంతరం మరో 15 నిమిషాల వరకు కూడా సమావేశం హాల్ కు చేరుకోలేకపోయిన తహసిల్దర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రతి ఒక్కరు విధిగా సమయ పాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జిల్లా రెవెన్యూ అధికారి గీత, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, ఆయా మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు అభినందించిన అధినేత నరేందర్ రెడ్డి




పెద్దపల్లి జిల్లా ప్రతినిధిఆగస్టు 07 (లోకల్ గైడ్ ) రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపికైనట్లు అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు. జావలిన్ త్రో డే సందర్భంగా జిల్లాలోని ఎన్టిపిసి లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన ఆదిత్య పథకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నేటి నుంచి హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆదిత్య పాల్గొన్నారు. పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

# హాస్టళ్ళు, రెసిడెన్షియల్ స్కూల్స్ ను విధిగా సందర్శించాలి

మండల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ భవేష్ మిశ్రా దిశానిర్దేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 07 : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ను క్రమం తప్పకుండా సందర్శించాలని మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ భవేష్ మిశ్రా దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యా సంస్థల నిర్వహణ గణనీయంగా మెరుగుపడేలా, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా మండల స్పెషల్ ఆఫీసర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మండల స్థాయి అధికారులను సమన్వయము చేసుకుని ప్రతి వారం -- ప్రతి విద్యా సంస్థను తప్పనిసరిగా సందర్శించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలతో పాటు, జిల్లాలో గల అన్ని కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలు, మహాత్మా జ్యోతిబాపూలే, బీ.సీ, ఎస్.సీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలను విధిగా సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా ఫుడ్ పాయిజనింగ్, పాముకాటు, తేలు కాటు వంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యా సంస్థలను సందర్శించిన సందర్భంగా గమనించిన అంశాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక యాప్ ద్వారా తమకు నివేదించాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడైనా డ్రైనేజీ సమస్య నెలకొని ఉంటే తక్షణమే పరిష్కరించాలని, సానిటేషన్ సమస్య నెలకొనకుండా చొరవ చూపాలన్నారు. శిథిలావస్థకు చేరిన పురాతన భవనాలు ఉంటే, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వెంటనే వాటిని తొలగింపజేయాలని ఆదేశించారు. విద్యార్థిని, విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు వీలుగా చేపట్టిన ఎఫ్.ఎల్.ఎన్ విధానం ప్రతి విద్యా సంస్థలోనూ పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. కాగా, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపొందించేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, చారిత్రక ప్రదేశాల సమాచారాన్ని క్షేత్రస్థాయి అధికారులు పక్కాగా అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతికి సి.ఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించాలి




నారాయణపేట ఆగష్టు 7:నారాయణ పేట జిల్లా ఎక్లాస్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి విద్యార్థి రంజిత్ పాము కాటు మరణానికి విద్యా శాఖ మంత్రి సి ఎం.రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిం చాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొది గెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.విద్యార్థి కుటుంబా నికి కోటి రూపాయల ఎక్స్ గ్రేసియా చెల్లించి,బాధిత కుటుంబంలో అర్హత గల వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని శుక్రవారం నారాయణపేట జిల్లా విద్యా శాఖ అధికారికి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లా దుతూ ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థుల ప్రాణాల కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రైవేటు బడుల మీద ఉన్న శ్రద్ధ ప్రభుత్వ బడుల మీద ప్రభుత్వానికి సోయి లేద న్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో పరిశుభ్రత లోపించి అనేక సమస్యలు తలెత్తితే జిల్లా విద్యా శాఖ నిద్రపోతుందా అంటూ ప్రశ్నించారు.ఈ కార్యక్ర మంలో పేట నియోజకవర్గ అధ్యక్షులు దాసరి అశోక్, కోశాధికారి రమేష్,మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కొక్కు గౌతం,బీఎస్పీ నాయకులు అజయ్ కుమార్,శివ కుమా ర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి



## ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

### మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం -- తుడుం కిరణ్ మాదిగ



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 7 రంగారెడ్డి జిల్లాఆమనగల్లు మండల కేంద్రంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకుడు మల్లెపోగు మల్లేష్ అధ్యక్షత వహించగా, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా నాయకుడు, మండల ఇన్‌చార్జ్ తుడుం కిరణ్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుడుం కిరణ్ మాదిగ మాట్లాడుతూ, 2004 ఆగస్టు 7న గుండెజబ్బులతో బాధపడుతున్న నిరుపేద చిన్నారులకు ఉచిత వైద్యం అందించాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమం ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వచ్చిందని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది పేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలు అందుతున్నాయంటే అది ఉద్యమ ఫలితమేనని పేర్కొన్నారు.మందకృష్ణ మాదిగ కేవలం వర్గీకరణ ఉద్యమానికే పరిమితం కాకుండా, పేదల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ, వృద్ధులు--వితంతువుల పెన్షన్లు, ఆహార భద్రత వంటి పలు సామాజిక ఉద్యమాలకు దిశానిర్దేశం చేసిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పులికంటి మైసన్న, వస్పుల సాయిలు, దరువుల రామచంద్రయ్య, జంతుక జానయ్య, కొమ్ము నరసింహులు, విజయ్ చందర్, అమర్, సుదర్శన్, కిరణ్ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధినిర్వహణలలో ఉన్నా పారిశుధ్య కార్మికుడిపై దాడి ఘటనలో పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య...



లోకల్ గైడ్ న్యూస్ 07 కొందుర్గ్.. రంగారెడ్డి లోని షాద్ నగర్ నియోజక వర్గంలో నీ కొందుర్గ మండల పరిధిలో గల చిన్న ఉమ్మెత్తల గ్రామపంచాయతీ పరిధిలో నేడు చాలా అమానవీయ ఘటన చోటు చేసుకుంది అయితే గ్రామంలో పారిశుధ్య కార్మికుడీగా పనిచేస్తున్న బ్యాగరి యాదయ్య పై అకారణంగా దాడి చేశారు అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వారు కబీర్ భూషయ్యా కబీర్ వీరేశంల నేడు ఉదయం గ్రామ చెత్తను ట్రాక్టర్లో యాదయ్యా కొద్ది దూరం వెళ్లాక గ్రామ రోడ్లకు అడ్డంగా మరో వాహనం నిలిచి ఉన్నందున మీ వాహనాన్ని కొంచెం ప్రక్కకు తీయండి అని అడిగిన యాదయ్యా ను వారు తీవ్రంగా తాడి చేసి తల పగల గొట్టారు.. ఈ సంఘటనపై స్పందించిన తెలంగాణ వ్యవసాయ.కార్మిక సంఘం నాయకులు బుద్ధుల జంగయ్య వారికి అండగా నిలిచి స్థానిక కొందుర్గ్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తూ నిందితులపై కట్టిన చర్యలు తీసుకోవాలని కోరారుఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోనేడు కార్మికుల.జీవితం దిన దిన జీవితం అదిరింపుకు బెదిరింపుల పర్వంగా దండగుతుందని ఎవరి మాట వినకున్న దాడికి దిగుతూ దౌర్జన్యాలు చేస్తున్నారు అని ఆయన అన్నారు గ్రామపంచాయతీలు పరిశుభ్రంగా ఉంటాయని వారే లేకుంటే ఎక్కడి చెత్త అక్కడే ఉంటుందని అది గమనించుకోవాల్సిన అవసరం గ్రామీణ ప్రజానీకానికి ఎంతైనా ఉందని ఆయన సూచించారు అధికారులు కూడా పంచాయతీ కార్మికుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని అది మానుకోవాలని అధికారులు నాయన కోరారు ముట్పూర్ గ్రామంలో కూడా పంచాయతీ కార్మికుడు ముక్కిడి శీను పై ఇలాంటి ఘటననే జరిగిందని పంచాయతీ పరిధిలో మాట్లాడి పరిష్కరించారని ఆయన పోలీసుల దృష్టికితీసుకువచ్చారు పంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ పనులు చేయడానికి ఉన్నారు కానీ వ్యక్తిగతమైన పనులు చేయడానికి కాదు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భాగాల నరసింహ జిపియూనియన్ మండల గౌరవ అధ్యక్షులు గోపి గడ్డ యాదయ్య మండల ప్రధాన కార్యదర్శి పామిడి జంగయ్య ప్రచార కార్యదర్శి చింతలపల్లి జంగయ్య ఉపాధ్యక్షులు సి యాదయ్య ఎం యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్

### -- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించాలని పిలుపు



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 7:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతిని కాపాడాలని, పర్యావరణ సమతుల్యతను పరిరక్షిస్తూ కరువు పరిస్థితులను నివారించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం చేపడుతున్న హరితహారం, వనమహోత్సవం వంటి కార్యక్రమాలను ప్రజలందరూ విజయవంతం చేయాలని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మేనేజర్ ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ ఏఈ, కౌన్సిలర్లు ఎనమల రమేష్, మొక్తాల వెంకటయ్య, నాగిళ్ల జగన్, అనూష శ్రీశైలం, రమేష్, రామకృష్ణ, షర్పు, మహబూబ్, మున్సిపాలిటీ సిబ్బంది, యువజన సంఘాల నాయకులు సురేష్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సోలాపూర్,భివండి లలో చేనేత రంగంలో ప్రతిభ కనపరిచిన నేత కళాకారులకు పూల బోకేలు అందజేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.అనంతరం పద్మశాలి సంఘం నాయకుడు,తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా,సీమాంధ్ర పెట్టుబడి దారులకు వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన చేనేత జౌళి శాఖ మంత్రి పదవిని తృణప్రాయంగా భావించి రాజీనామా చేసి తన చివరి ఊపిరి వరకు తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా అలుపెరగని పోరాటాలు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతేనే మా బతుకులు బాగుపడతాయని ఆత్మ బలి దానం చేసుకున్న సిరిపురపు యాదయ్య ఇలా ఎంతో మంది నేత కార్మికులు పద్మశాలీయులు తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారు అని వారి సేవలను కొనియాడారు.కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 12సంవత్సరాలు కావస్తున్నా చేనేత కార్మికుల ఆత్మ హత్యలు ఆగలేదని,ఎన్నికల్లో చేనేత కార్మికులకు కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అందుకే చేనేత కార్మికుల ఆత్మ హత్యలు ఆగాలన్న,నేత కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్నా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15శాతం ఉన్న పద్మశాలీయులు రాజకీయాలకు అతీతంగా రాజ్యాధికారంలో వాటా సాధన కోసం మేమెంతో మాకంత అనే నినాదంతో,సామాజిక న్యాయం,ఆత్మ గౌరవం,అస్తిత్వం కోసం పోరాటాలు చేసి పార్లమెంట్,అసెంబ్లీలలో మంత్రి వర్గంలో,కార్పొరేషన్ చైర్మన్ లలో వాటా దక్కించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు సిఎచ్ మొగిలి,సాగర్,కె కృష్ణ మూర్తి,రాజలింగు,మల్లయ్య,రాజమౌళి,లచ్చయ్య,నారాయణ,చిందం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేముల వెంకటాద్రి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన..

### .మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు



లోకల్ గైడ్ ఆగస్టు 07 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంకేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో విలేజ్ కేసముద్రం గ్రామం 7వ వార్డుకు చెందిన వేముల వెంకటాద్రి రెడ్డి దశదిన కార్యక్రమాన్ని హాజరై చిత్రపటానికి పుష్పగుచ్చం సమర్పించి నివాళు లర్పించిన,కుటుంబ సభ్యులను పరామర్శించిన ఓదార్చారు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ వెంకటాద్రి రెడ్డి రైతులతో గ్రామ ప్రజలతో మంచితనంతో మానవత్వంతో అందరికీ సహాయ సహకారాలు అందించుకుంటూ గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు అని వర లేని లోటు వారి కుటుంబానికి తీర్చలేనిదని సంతాపం తెలిపారు

## రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే ప్రారంభించాలి

### జి ఎన్ పి ఎస్ ఆమనగల్లు మండల సదస్సులో ప్రభుత్వానికి నాయకుల డిమాండ్




లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 7: గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, రెండో విడత గొర్రెల పంపిణీని నగదు బదిలీ (డీబీటీ) విధానంలో తక్షణమే ప్రారంభించాలని జి ఎన్ పి ఎస్(గొర్రెలు, మేకల) పెంపకందారుల సంఘం) నాయకులు డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని బీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన జి ఎన్ పి ఎస్ ఆమనగల్లు మండల సదస్సులో ఈ మేరకు తీర్మానం చేశారు.సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జి ఎన్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్‌పేట మల్లేష్ మాట్లాడుతూ, గొర్రెలు, మేకల పెంపకందారులు తరతరాలుగా సమాజానికి పోషకాహారం అందిస్తున్నప్పటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. సంఘం గత మూడు దశాబ్దాలుగా వారి హక్కుల కోసం పోరాడుతూ ఉచిత మేపు హక్కులు, పశువైద్య సేవలు, మేత భూములు, తుమ్మ చెట్ల వినియోగ హక్కులు, ఎక్స్‌గ్రేషియా, సబ్సిడీ రుణాలు తదితర అంశాల్లో అనేక విజయాలు సాధించిందని తెలిపారు. జి ఎన్ పి ఎస్జిల్లా నాయకులు కాస మల్లేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వంద రోజుల్లోనే రెండో విడత గొర్రెల పంపిణీ చేపడతామని హామీ ఇచ్చిందని, అయితే రెండున్నరేళ్లు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. వెంటనే నగదు బదిలీ విధానంలో పంపిణీ ప్రారంభించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సదస్సులో ప్రభుత్వం అమలు చేయాల్సిన పలు డిమాండ్లను నాయకులు ప్రస్తావించారు. రెండో విడత గొర్రెల పంపిణీతో పాటు జీవో నెం.1016, 559లను అమలు చేయడం, అటవీ ప్రాంతాల్లో ఉచిత మేపు హక్కులు కల్పించడం, అన్ని గొర్రెలకు ఉచిత బీమా, కొత్త పశువైద్యశాలల ఏర్పాటు, ఖాళీ పోస్టుల భర్తీ, 50 ఏళ్లు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5 వేల పెన్షన్, ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచడం, గొల్ల--కురుమ యువతకు సబ్సిడీతో గొర్రెల ఫారాలు ఏర్పాటు చేయడం, ఉపాధి హామీ పథకం ద్వారా సామూహిక గొర్రెల షెడ్లు, ప్రతి గ్రామ సొసైటీకి కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలని కోరారు.ఆగస్టు 11న ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న మహాసభలను విజయవంతం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారులు, గొల్ల--కురుమ సంఘాల ప్రతినిధులకు నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జి ఎన్ పి ఎస్ఆమనగల్లు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా నిట్ట నారాయణ, అధ్యక్షులుగా కావటి కొండల్, ఉపాధ్యక్షులుగా కట్ట పర్వతాలు, టి. సత్యం, ప్రధాన కార్యదర్శిగా నిట్ట కొండల్, సహాయ కార్యదర్శులుగా డి. నారయ్య, ఈదమయ్య, కోశాధికారిగా జాజల కుమార్, సోషల్ మీడియా బాధ్యులుగా కడారి వెంకటేష్, బన్నె నరసింహ, కృష్ణ ఎన్నికయ్యారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ నిట్ట నారయ్య, ముక్కెరి కృష్ణయ్య, బర్ల వెంకటయ్య, సాయిలు, కృష్ణయ్య, మండలంలోని వివిధ సొసైటీల అధ్యక్షులు, కార్యదర్శులు, గొల్ల--కురుమ కుల పెద్దలు, గొర్రెల కాపరులు, సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

### ఆగస్టు 11 నుంచి ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ అవగాహన వారోత్సవాలు



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 7: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆగస్టు 11 నుంచి "ప్లాస్టిక్ అవగాహన వారోత్సవాలు" నిర్వహించనున్నట్లు క్లబ్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మరియు పీఆర్‌ఓ లయన్ ఎం.ఏ. పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వారోత్సవాల్లో భాగంగా ఆమనగల్లు పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాలు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే మార్గాలు, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర వంటి అంశాలపై నిపుణులతో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలు వందల సంవత్సరాల పాటు నేలలో కరగకుండా ఉండి భూసారాన్ని దెబ్బతీస్తాయని, వర్షపు నీటి కాలువలను మూసివేసి వరదలకు కారణమవుతాయని తెలిపారు. పశువులు, పక్షులు, జలచరాలు ప్లాస్టిక్‌ను ఆహారంగా భావించి మింగడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల వెలువడే విషవాయువులు వాయు కాలుష్యాన్ని పెంచి శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు దారితీస్తాయని, మైక్రోప్లాస్టిక్స్ ఆహారం, తాగునీటి ద్వారా మానవ శరీరంలోకి చేరి ఆరోగ్య సమస్యలను సృష్టిస్తున్నాయని వివరించారు. ప్లాస్టిక్ కాలుష్యం కారణంగా భూగర్భ జలాలు కలుషితమవడంతో పాటు జీవవైవిధ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు.విద్యార్థులు ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచులు ఉపయోగించాలని, స్టీల్ లేదా రాగి నీటి సీసాలను వినియోగించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా రీసైక్లింగ్‌కు పంపించాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర ప్రజల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా అవగాహన కల్పించాలని కోరారు."ప్లాస్టిక్ రహిత సమాజం -- పరిశుభ్రమైన భవిష్యత్తు" అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ వారోత్సవాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజలు చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని లయన్ ఎం.ఏ. పాషా పిలుపునిచ్చారు.

## వరుణ యాగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలి.

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.:ఈ నెల 10న నాగార్జునసాగర్ సమీపంలోని విజయ విహార్ వద్ద నిర్వహించనున్న వరుణ యాగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హాజరుకానున్నారన్న ప్రాథమిక సమాచారం మేరకు ఏర్పాట్ల విషయమై నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ శుక్రవారం నాగర్జున సాగర్ సమీపంలోని విజయ విహార్ ను సందర్శించారు. వరుణ యాగం నిర్వహించే యాగస్థలి, ప్రవచనశాల ,యాగ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్ల పై దేవాదాయ , రెవెన్యూ, పోలీసు,ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.వరుణ యాగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యాగశాల ఏర్పాటు చేసే ప్రదేశం, భారీకేడింగ్ , పగోడాల ఏర్పాటు,ప్రవచనశాల ,టెంట్లు,ఎల్ఈడిలు,పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు వివిధ ప్రాంతాల నుండి యాగం నిర్వహించేందుకు వచ్చే ఋత్వికులు,అర్చకులకు వసతి సౌకర్యాల వంటి ఏర్పాట్లన్నీ చేయాలని చెప్పారు. అంతేకాక అన్ని చోట్లా భారీకేడింగ్ ఏర్పాటు చేయాలని ,ప్రవచనాలు వినేందుకు బయట నుండి వచ్చే సాధారణ ప్రజలకు , యాగానికి హాజరయ్యే ప్రముఖులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, మంత్రులు,పార్లమెంట్ సభ్యులు,శాసనమండలి, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు అధిరులు హాజరుకానున్న దృష్ట్యా యాగశాల వద్ద యాగాన్ని తిలకించేందుకు అవసరమయ్యే ఏర్పాట్లతో పాటు,బందోబస్తు, ఇతర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.విజయవిహార్ మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోటేశ్వరరావును ఆదేశించారు.అవసరమైన చోట పగోడాల ఏర్పాటుతోపాటు, తాగునీరు,మూత్రశాలలు, ముందు రోజు నుండి యాగానికి వచ్చే ఋత్వికులు ,అర్చకులకు భోజన,వసతి సదుపాయాలు కల్పించాలన్నారు.పోలీస్ శాఖ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ,వరుణ యాగం నిర్వహించే స్థలం మొత్తం ప్లాన్ తో సహా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రమేష్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, యాదాద్రి దేవాలయ డిప్యూటీ ఈవో డి. భాస్కర్ జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కే. భాస్కర్ ,డీఎస్పీ రవి, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## వివరాల సేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి.

### రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళికెరి.

లోకల్ గైడ్ ఆగస్టు 07 మహబూబాబాద్ జనగణన--2027




కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్ బుక్ తయారీకి అవసరమైన గ్రామ డైరెక్టరీ, పట్టణ డైరెక్టరీ వివరాల సేకరణను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళికేరి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ కలెక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర జన గణన సంచాలకులు మాట్లాడుతూ భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం- న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకుల కార్యాలయం మార్గదర్శకాల మేరకు జిల్లాల పరిధిలో అన్ని చార్జ్‌ల పరిధిలో ఫీల్డ్ ఫంక్షనరీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణల ద్వారా సమాచార సేకరణ, నమోదు ప్రక్రియలో ఏకరూపత, ఖచ్చితత్వం, నాణ్యతను నిర్ధారించేందుకు సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, రవాణా, బ్యాంకింగ్ సేవలు, పోస్టల్ సేవలు, వ్యవసాయం, మార్కెటింగ్ సౌకర్యాలు, సామాజిక, ఆర్థిక మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా జనగణన హ్యాండ్ బుక్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసే విధానంపై క్షేత్ర సిబ్బందికి తగు శిక్షణ అందించాలని తెలిపారు. చార్జ్ అధికారులు తమ పరిధిలోని ఫీల్డ్ ఫంక్షనరీలకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతి గ్రామం, పట్టణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. నమోదయ్యే ప్రతి సమాచారం సంపూర్ణంగా, ఖచ్చితంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. హ్యాండ్ బుక్ పార్ట్ - ఎ లో గ్రామ, పట్టణ డైరెక్టరీలు, పార్ట్ - బి లో ప్రాథమిక గణన సారాంశం ఉంటాయని తెలిపారు. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార సేకరణ జరుగుతుందని తెలిపారు. ఛార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ నిర్వహణ, ఫీల్డ్ వర్క్ పర్యవేక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ, నిర్ణీత గడువులో పనుల పూర్తి వంటి అంశాలు పొందుపరచబడి ఉంటాయని, డేటా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ/పట్టణ కోడ్లు సక్రమంగా నమోదు చేయాలని, తప్పనిసరి వివరాలన్నీ నమోదు చేయాలని, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులతో సరిపోలే విధంగా సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. డేటా భద్రత పరంగా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, పోర్టల్ మాత్రమే ఉపయోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా / వ్యక్తిగత మెసేజింగ్ ద్వారా పంచరాదని, పని పూర్తయిన వెంటనే లాగ్ అవుట్ చేయాలని తెలిపారు. అలాగే ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు.అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జనగణన హ్యాండ్‌బుక్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, విధాన నిర్ణయాలు, పరిశోధనలకు ప్రామాణిక సమాచార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన అన్ని చార్జ్ అధికారులు, ఫీల్డ్ ఫంక్షనరీలకు 23 వ తేదీన శిక్షణ ఇవ్వడం జరిగిందని, వారు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, సమాచార సేకరణ చేయాలని, వెబ్ సైట్ పోర్టల్ ఆగస్ట్ 10 నుండి సెప్టెంబర్ 8 వరకు అందుబాటులోకి వస్తుందని నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాకు సంబంధించిన గ్రామీణ, పట్టణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, మౌలిక వసతులపై సమగ్ర సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, భవిష్యత్ ప్రణాళికాబద్ధ అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు. సూచించిన సెక్షన్ల ప్రకారం పకడ్బందీగా జిల్లాలో సర్వేను నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, ఇంటర్ ఇంటర్మీడియట్ అధికారి మదర్, ఇంచార్జ్ వెల్ఫర్ అధికారిని శిరీష, డిఎస్ఓ రమేష్, ఆర్ అండ్ బి, పిఆర్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, ఎల్డిఎం యాదగిరి, డిపిఓ రేవంత్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, ఆర్టీసీ డిఎం కల్యాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# యువకుడు ఆత్మహత్య..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కాశిరెడ్డి పల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడుముంజం ప్రవీణ్(29) టైల్స్ పని చేస్తు జీవిస్తున్నాడు.గురువారం మధ్యాహ్నం వేళ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.సమాచారం అందుకున్న తాళ్ల గురిజాల ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.కాగా ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి కి ఘనంగా సన్మానం



నారాయణ పేట ఆగస్టు 7:బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గా అడివి సత్యవరం మాజీ ఉపసర్పంచ్ పెగడ బండ నర్సింహా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్ర వారం మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు కాడే చూర్ మహాలక్ష్మి నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాగనూరు మండల అధ్యక్షులు జయా నంద్ రెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శి కనకరాజు, జిల్లా కౌన్సిల్ మెంబెర్ వాటికి మల్లేష్,మాజీ మండల అధ్యక్షుల నారాయణ, ప్రధాన కార్యదర్శి లు తిమ్మప్ప,అశోక్ గౌడ్,బీజేఎం జిల్లా నాయకులు మంజునాథ్, మాజీ బీజేఎం మండల అధ్యక్షుడు జి.అశోక్, యువ నాయకులు సుమంత్ కడేచూర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో పరిస్థితుల్లో ఆరుతడి, కూరగాయల పంటల సాగు మేలు”””



లోకల్ గైడ్ ఆగస్టు 07 మహబూబాబాద్ “మహిళా సంఘాల సహకారంతో కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచాలి -కూరగాయల సాగుతో నిత్య ఆదాయం”మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐ.ఏ.ఎస్. ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ జిల్లాలో 4000 ఎకరాలలో కూరగాయలు సాగు విస్తీర్ణానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న అధ్యక్షతన మండలాల సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 524 ఎకరాల్లో మహిళా స్వయం సహాయ సంఘాల ద్వారా, వ్యవసాయ సహకారంతో కూరగాయలు సాగును చేపట్టడం జరిగింది. ప్రస్తుత వానాకాలంలో అనుకూలంగా ఉన్న టమాటా, వంగ, పచ్చి మిరప, బీర,సొర,కాకర, బోడ కాకర,బెండ, చిక్కుడు, ఆకుకూరలు, మొదలైన అన్ని రకాల కూరగాయలను సాగు చేస్తున్నారు. కురవి, డోర్నకల్, మరిపెడ ,చిన్నగూడుర్, నర్సింహులపేట, తొర్రూరు, దంతాలపల్లి, నెల్లికుదురు, మహబూబాద్, గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, గంగారం, తదితర అన్ని మండలాల్లో జిల్లా వ్యాప్తంగా సాగు చేస్తున్నారు. కూరగాయ రైతులు ఆధునిక పద్ధతులు ( పందిరి సాగు , ట్రెల్లిస్ , ఎత్తు మడులు, మల్చింగ్ , బిందు సేద్యం, ఫారం పాండు ( నీటి కుంటలు - పంట కుంటలు) సేంద్రియ పద్ధతులు, నేచురల్ ఫార్మింగ్ , మార్కెటింగ్ , తదితర వాటిని రైతులు పాటించే విధంగా సన్నద్ధం చేయాలని తెలిపారు. రైతు రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం వస్తుంది.కనుక రైతులను కూరగాయల సాగు చేసే విధం గా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఐకెపి ఇూవీ శ్రీకాంత్, ఉద్యాన అధికారులు-బాజీ శాంతిప్రియదర్శిని,వీ స్రవంతి, కార్యాలయ సిబ్బంది జ్యోస్న, సుకన్య, రామకృష్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పొట్ట కొట్టే కేంద్ర విధానాలను తిప్పికొడదాం

**జైల్‌భరోను జయప్రదం చేద్దాం -- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 7 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే కేంద్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా శుక్రవారం కారేపల్లిలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. గ్రామీణ పేదలకు కొంతమేర ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచేందుకు కొత్త బిల్లులను తీసుకువస్తూ ఉపాధి అవకాశాలను కుదించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడం ద్వారా కార్మిక హక్కులను హరించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే విధానాలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ముప్పు కలిగిస్తోందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాగేశ్వరరావు తెలిపారు. ప్రజా హక్కుల పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించే జైల్‌భరో కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని కోరారు. పేదల ఉపాధి, కార్మికుల హక్కులు, రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం జరిగే ఈ పోరాటాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కే. నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కేసగాని ఉపేందర్, ఎనమనగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం, పాసిని నాగేశ్వరరావు, నాగమణి, కమల, రాధ, హుస్సేన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం.
# ప్రతి పేదవాడి ఇంట్లో ఆరోగ్యశ్రీ పథకం.

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం.**

**ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇన్చార్జి బొర్రా భిక్షపతి మాదిగ.**




లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 7జడ్చర్ల కేంద్రంలోని సిగ్నల్ గడ్డలో కేక్ కట్ చేస్తూ ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొర్రా బిక్షపతి మాదిగ ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జి, టైగర్ జంగయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 ఆగస్టు 7, 8, న జరిగిన ఘట్టాలను వివిధ పేపర్లలో వచ్చిన వార్తలను వీడియోలను దీక్ష శిబిరంలో అందరికీ చూపిస్తూ, సమస్త పేద వర్గాలకు తెలియజేయాలని పిలుపునిస్తూ, 2004 ఆగస్టు 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమ పోరాట ఫలితమే నేడు ఆరోగ్యశ్రీ పథకం అని అన్నారు. ఆగస్టు 7, 2004వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి డా. రాజశేఖర్ రెడ్డి స్వయంగా అసెంబ్లీలో మాట్లాడుతూ, చిన్నపిల్లలకు గుండె జబ్బులు వస్తే ఉచితంగా ఆపరేటర్లు చేయించాలని మందకృష్ణ మాదిగ హైదరాబాద్ నగరంలో ఆగస్టు 7, 8,న రెండు రోజులపాటు రెండు రాష్ట్రాలలో ఉన్న గుండెజబ్బుల వారిని కులమత ప్రాంతం,భేదం లేకుండా నడిపిన పోరాటమే నేడు ఆరోగ్యశ్రీ పథకం అని వైయస్సార్ అన్నారు అని తెలిపారు. పేద కుటుంబాలకు చెందిన చిన్నపిల్లల గుండెజబ్బుల నివారణ చికిత్స కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుడు చేసిన పోరాటం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే సామాజిక ఆరోగ్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది అని, కేవలం కుల రిజర్వేషన్ల కోసమే కాకుండా మానవతా దృక్పథంతో ఆయన చేసిన ఈ ఉద్యమం ఎందరో పేద చిన్నారుల ప్రాణాలను కాపాడింది అని అన్నారు. ఈ పోరాటంలో ఆయన పోషించిన కీలకపాత్ర మరియు ప్రస్థానం, ఉద్యమానికి మూలం, 2004లో జరిగిన సంఘటన నసీమా అనే బాలిక ఉదాహరణతో 2004 ఖమ్మం జిల్లా మధిరకు చెందిన నసీమ అని, ముస్లిం కార్మికుడి కుటుంబానికి తీవ్ర గుండె జబ్బుతో బాధపడుతుంది ఆమె ఆపరేషన్కు 1,40,000 అవసరం కాక అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కేవలం 25 వేలు మంజూరు చేసింది. ప్రభుత్వంతో ఘర్షణ మిగిలిన నిధుల కోసం మందకృష్ణ మాదిగ అప్పటి ముఖ్య మంత్రి వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డిని ఆశ్రయించారు. అయితే ఇలాంటి వాటికి నిధులు ఇస్తే మిగతావారు కూడా వస్తారని ప్రభుత్వం పై భారం పడుతుందని సీఎం నిరాకరించారు. దీనిపై స్పందించిన మందకృష్ణ మాదిగ పేద పిల్లల ప్రాణాల కంటే ప్రభుత్వానికి ఏది ఎక్కువ కాదని పోరాటానికి సిద్ధమయ్యారు. చిన్నారుల గుండెజబ్బుల చికిత్స కోసం భారీ ర్యాలీలు అరెస్టులు హైదరాబాదులో నిరసన మొదలై, పేద కుటుంబాల వృద్రోగ బాధిత పిల్లలను వారి తల్లిదండ్రులను ఏకం చేసి మందకృష్ణ మాదిగ 2004 ఆగస్టులో హైదరాబాదులో ఒక భారీ చారిత్రాత్మక ర్యాలీ నిర్వహించారు. పోరాట తీవ్రత చిన్నారుల ప్రాణాలు కాపాడాలంటూ సచివాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఆ సమయంలో ఉద్రిక్త చోటుచేసుకుంది ఈ నిరసన కారణంగా అప్పట్లో మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్టు కూడా చేశారు. ఈ ఆందోళన సమయంలో సరైన వైద్యం అందక కొందరు పిల్లలు మరణించడం తీవ్ర సంచలనం సృష్టించింది. సాధించిన విజయాలు ప్రభుత్వం దిగుతుడు, మందకృష్ణ మాదిగ చేసిన నిరంతర వృత్తిడి ఆందోళన పోరాట ఫలితంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిగివచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. ఉచిత స్క్రీనింగ్ క్యాంపులు 2004 ఆగస్టులోనే రాష్ట్రవ్యాప్తంగా 24 ఉచిత గుండెదబ్బుల నిర్ధారణ క్యాంపులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటి ద్వారా సుమారు 5500 మందికి పైగా చిన్నారులకు గుండె జబ్బులు ఉన్నట్లు గుర్తించారు. ఉచిత గుండె ఆపరేషన్లు కార్పొరేట్ ఆసుపత్రుల సహకారంతో వేలాదిమంది పేద పిల్లలకు ఉచితంగా గుండాపరేషన్లు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించారు. ఇదే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి పునాది. కృష్ణ మాదిగ చిన్నారుల గుండెజబ్బుల కోసం చేసిన సుదీర్ఘ పోరాటమే తదనంతర కాలంలో వైయస్సార్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టిన విప్లవాత్మక రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సేవల పథకం కు ప్రధాన పునాదిగా నిలిచింది. ఇదే పథకం స్ఫూర్తితో తర్వాత కాలంలో దేశవ్యాప్తంగా ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకువచ్చింది. మందకృష్ణ మాదిగ కేవలం దళిత ఉద్యమ నేతగానే కాకుండా వికలాంగుల హక్కులు, వృద్ధులు వితంతువుల పింఛన్ల పెంపు, మరియు పేద పిల్లల ఉచిత గుండె వైద్యం కోసం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన చేసిన ఈ నిరంతర ప్రజాసేవను గుర్తిస్తూ భారత ప్రభుత్వం 2025లో ఆయనకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు ప్రకటించి గౌరవించింది.ఈ కార్యక్రమంలో టైగర్ జంగయ్య మాదిగ, బచ్చల కూర వినోద్ మాదిగ, కరాటే శ్రీను మాదిగ, లక్ష్మీ మాదిగ, భీమరాజు మాదిగ, దగ్గుల బాలరాజు మాదిగ, బృందం గోపాల్ మాదిగ, యాదయ్య మాదిగ, శ్రీధర్ మాదిగ, రమేష్ మాదిగ, శివ మాదిగ, మల్లికార్జున మాదిగ, రాజు మాదిగ, సత్యం మాదిగ, ఆంజనేయులు మాదిగ,మరియు అడ్రస్ రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బోడసక్రం నాయక్

**.... మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ బోడసక్రం నాయక్‌కు బి.ఆర్.ఎస్. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.**



లోకల్ గైడ్ ఆగస్టు 07 కురవి మహబూబాబాద్ జిల్లా కురవి మండలంహరిదాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోడసక్రం నాయక్ ఈరోజు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్.) పార్టీలో చేరి బీఆర్ఎస్ నాయకుడిగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం బీఆర్ఎస్ పాలనలోనే సాధ్యమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, ప్రజల ఆశలు నెరవేరలేదని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా హరిదాస్ తండా గ్రామ సర్పంచ్ భూక్యా శోభన్ బాబు నాయకత్వంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ బోడసక్రం నాయక్‌కు బి.ఆర్.ఎస్. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఇస్లావత్ రాజు ఉపసర్పంచ్‌లలితా ప్రసాద్ -- వార్డ్ మెంబర్. బానోత్ రమేష్ వార్డ్ మెంబర్ బానోతు వీరన్న గ్రామ అధ్యక్షులుధరావత్ వెంకన్న సుందర్లాల్ బీఆర్ఎస్ నాయకులుభూక్యా సుమన్ ముఖ్య నాయకులుభూక్యా అనిల్ బీఆర్ఎస్ నాయకులు. భూక్యా రవి కార్యకర్త. బానోత్ ప్రసాద్ కార్యకర్తకార్యక్రమంలో మాట్లాడిన బోడసక్రం నాయక్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, గ్రామాభివృద్ధి కోసం బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ముఖ్య లక్ష్యమని చెప్పారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన మరోసారి పేర్కొన్నారు.సర్పంచ్ భూక్యా శోభన్ బాబు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని బీఆర్ఎస్ నాయకత్వంలో ముందుకు సాగుతామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ నాయక్ మాట్లాడుతూ, బోడసక్రం నాయక్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం వల్ల హరిదాస్ తండా ప్రాంతంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. గ్రామీణ సమస్యల పరిష్కారానికి పార్టీ కట్టుబడి పనిచేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులందరూ కలిసి గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమం మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కృషి చేయాలని సంకల్పించారు.హరిదాస్ తండా గ్రామంలో జరిగిన ఈ రాజకీయ పరిణామం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బోడసక్రం నాయక్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం ద్వారా గ్రామస్థాయిలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సేవే ప్రధాన ధ్యేయంగా తీసుకొని గ్రామాభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# స్టడీ టూర్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ,శాసనసభను ఒడిస్సా అసెంబ్లీ శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు సందర్శన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.స్టడీ టూర్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి, శాసనసభను ఒడిస్సా అసెంబ్లీ శాఖల సంబంధిత స్టాండింగ్ కమిటీ సభ్యులు సందర్శించారు.ఒడిస్సా స్టాండింగ్ కమిటీ చైర్మన్ సుధీర్ రంజన్ పథజోషి నేతృత్వంలో విచ్చేసిన సభ్యులకు శాసనమండలి సమావేశ మందిరంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ , కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి, లెజిస్లేటివ్ అధికారులు గుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించి మెమొంటోలు బహుకరించారు.అనంతరం తెలంగాణ, ఒడిస్సా రాష్ట్రాల శాసనసభలలో కమిటీల ఏర్పాటు, పనితీరుపై సమావేశంలో చర్చ జరిగింది.హ

# ఆగస్టు 10 జైల్ బరో జయప్రదం చేయండి సిఐటియు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆగస్టు పదిన జరుగు జైల్ బరో జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా జిల్లా కార్యదర్శి ఎం డి సలీం ను పిలుపునిచ్చారు శుక్రవారం నల్లగొండ పట్టణ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ బీసీ డబ్ల్యు యు బిసి ఐ టి యుపట్టణ అధ్యక్షుడు సల్వోజు సైదాచారి అధ్యక్షున సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమం సందర్భంగా నల్లగొండ పట్టణంలో జరుగు నిరసన ర్యాలీలో పాల్గొంటామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్పోరేట్లకు అనుకూలంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ విధానాలు మానుకొని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాలు అన్ని రకాల జాతీయ రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నల్లగొండ పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండపల్లి సత్తయ్య. తెలంగాణ బిల్డింగ్ ఒ ఆధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట రవీందర్. కార్పెంటర్స్ యూనియన్ నాయకులు. కార్యదర్శి కాసోజు ప్రభు చారి ఉపాధ్యక్షుడు బై రోజు ఆంజనేయులు. . గడగోజు శ్రీనివాస్ చారి. నరసింహ చారి. సోమయ్య చారి. గడగోజు సైదాచారి. జనార్ధన్ చారి బత్తిలోజు సైదాచారి. తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే ముఖ్య ఉద్దేశం.

**జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి చంద్రశేఖర్.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చేంద్ర శేఖర్ అన్నారు. సర్ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, సర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్,తదితర అంశాలపై శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గత వారం నిర్వహించిన సమావేశంలో ఆయా పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, సర్ కార్యక్రమంపై సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సర్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ను ఆయన సమావేశానికి హాజరైన పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. సరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25,2026 నుండి ఆగస్టు 10 వరకు బిఎల్ ఓ ల ఇంటింటి సందర్శన ఉంటుందని, 10 న పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, ఆగస్టు 17 న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, 17 నుండి సెప్టెంబర్ 16 వరకు నెల రోజులపాటు ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాల స్వీకరణ, ఆగస్టు 17 నుండి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల పరిష్కారం ఉంటాయని, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ ప్రజాప్రతినిధులకు వివరించారు. సర్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో 99.95% డిజిటలైజేషన్ పూర్తయినట్లు కలెక్టర్ వెల్లడించారు. కేంద్ర న్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల ఎడిట్ ఆప్షన్ బి ఎల్ వో లకు ఇచ్చినందున, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురితమయ్యే నాటికి ఓటరు జాబితాలో పూర్తి స్పష్టత రావాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు జాబితా నుండి తొలగిపోకూడదని, అలాగే అర్హత లేని వారు జాబితాలో ఉండరాదని చెప్పారు. ఎన్యుమరేషన్ ఫారాల సవరణ పకడ్బందీగా నిర్వహించాలని, ఈ విషయమై అందరికీ తెలిసేలా అవసరమైతే మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి మరోసారి రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి బిఎల్ఓ ఎన్యుమరేషన్ ఫారాలు కరెక్షన్ చేసి ఇవ్వాలని,నియోజకవర్గస్థాయి బూతు లెవల్ ఏజెంట్లు బిఎల్ఓ స్థాయిలో జరిగే సమావేశాలకు హాజరై ఫారాలు మరో సారి పరిశీలించుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని కోరారు .ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురితం చేయనున్నందున, ఎన్యూమరేషన్ ఫారాల కరెక్షన్ డిజిటలైజేషన్ ను ఈ నెల 10 లోగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ రెండు, మూడు పోలింగ్ బూతులు ఒకే చోట ఉన్నట్లయితే ఓటర్లకు దగ్గరయ్యే లొకేషన్ లో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఎవరైనా ఓటర్లు తప్పుడు ధృవపత్రాలు సమర్పించి ఓట్లు పొందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చనిపోయిన ఓటర్ల తొలగింపు సందర్భంగా మరోసారి పూర్తి స్థాయిలో పరిశీలించి తొలగించాలని, ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు తప్పుగా ఉన్నట్లయితే సరి చేయాలని సూచించారు.జిల్లాలో సర్ కార్యక్రమాన్ని బిఎల్ ఓ లు పారదర్శకంగా, నిర్దేశించిన సమయం ప్రకారం సమర్థవంతంగా నిర్వహించడం పట్ల బిఎల్ఓ లను, జిల్లా యంత్రాంగాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులుఅభినందించారు .సిపిఐఎం.నర్సిరెడ్డి,బిజెపి నుండిలింగస్వామి టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ నుండి ముంతాజ్ అలీ, ఎన్సీపీ నుండి రఫీక్ , ఏఐఎంఐఎం నుండి ఖాజా గౌస్ మొహియుద్దీన్, బిఎస్పీ నుండి రవిశంకర్, టిడిపి నుండి తేలు అన్న రవి తదితరులు మాట్లాడారు. ఆర్డీవోలు వై. అశోక్ రెడ్డి, శ్రీదేవి ,పద్మప్రియలు వారి డివిజన్లకు సంబంధించి ఇప్పటివరకు సర్ డిజిటలైజేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ సమాచారాన్ని తెలియజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి, ఏ ఈ ఆర్ వో లు, తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దార్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

## అక్షర హైస్కూల్లో వైభవంగా బోనాల వేడుకలు



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 7 మక్తల్ స్థానిక అక్షర హైస్కూల్లో ఆషాఢం మాసశీ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోజున "బోనాల పండుగ" వేడుకలను పాఠశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరయ్యారు. విద్యార్థినులు భక్తిశ్రద్ధలతో బోనాలను అలంకరించి, నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా



వెళ్లి పట్టణశీ లోని నల్ల జానమ్మ అమ్మవారి కి నైవేద్యం సమర్పించి ఆశీస్సులు పొందారు, . చిన్నారుల పోతురాజుల వేషధారణలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి."మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, మన సంస్కృతి ప్రాముఖ్యతను భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతోనే పాఠశాలలో ఇలాంటి సాంప్రదాయ వేడుకలను నిర్వహిస్తున్నామని,బోనాల పండుగ ద్వారా విద్యార్థులలో భక్తిభావంతో పాటు ఐక్యత, సాంస్కృతిక స్పృహ పెరుగుతుంది" అని యాజమాన్యం వారు తెలిపారు.ఈ వేడుకల్లో పాఠశాల అకాడమిక్ భాస్కర్ , ప్రిన్సిపాల్ శ్రీ రమేష్, , ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మక్తల్ సెట్విన్ లో ఘనంగా ఆషాఢ బోనాల వేడుకలు ...






మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 7 తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన సంప్రదాయ పండుగ బోనాలు.. మక్తల్ సెట్విన్ కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిపై భక్తి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని ప్రతిబింబించే ఈ వేడుకల్లో బోనాలు తయారు చేసి, నైవేద్యం వండుకుని తీసుకువచ్చి విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకొని, పసుపు-కుంకుమలతో అలంకరించిన బోనం పాత్రలను తలపై మోసుకుంటూ అమ్మవారికి సమర్పించారు. సెట్విన్ మక్తల్ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, బోనాలు పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు సంప్రదాయాలను కాపాడుతూ, భక్తి భావంతో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇన్ చార్జి తిమ్మన్న, మగ్గం వర్క్ ట్రెయినర్ వీరమ్మ, టైలరింగ్ ట్రైనర్‌ఫర్హానా బేగం, బ్యూటీషియన్ ట్రైనర్ స్వప్న , సిబ్బంది ప్రవీణ్, లక్ష్మి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ
## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి - సిఐటియు



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు07 గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు.గురువారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఎంపిడిఓకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 10న జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తోందని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు విజయలక్ష్మి, యశోద, మల్లేశ్వరి, భవాని, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బాబా భక్తుల "మహా సారె" సమర్పణ







అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు07(ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా గుర్రాలచెరువు గ్రామశివారులో కొలువై ఉన్న స్వయంభూ శ్రీ కనకదుర్గ అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా ఆషాఢ సారె సమర్పించారు.అశ్వారావుపేట జంగారెడ్డిగూడెం రోడ్డులోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయం నుండి బాబా భక్తులు ఈ సారెను తీసుకొచ్చారు. అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి భక్తులు సమర్పించిన ఈ సారె ఇరు శైవ, వైష్ణవ, శాక్తేయ భక్తులను అలరించింది.అమ్మవారికి 108 రకాల రుచికరమైన మిఠాయిలను మహా నైవేద్యంగా, 27 రకాల నోరూరించే పండ్లను ప్రత్యేకంగా సమర్పించారు. సాంప్రదాయ పట్టుచీర, రవికె, పసుపు, కుంకుమ, గాజులతో కూడిన మంగళ ద్రవ్యాల ఊరేగింపు భక్తజన సందోహంగా మారింది.సాయిబాబా ఆశీస్సులతో, కనకదుర్గమ్మ కరుణతో లోకమంతా సుభిక్షంగా ఉండాలని, అందరి ఇళ్లల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నిండాలని భక్తులు కోరుకున్నారు.అశ్వారావుపేట సాయిబాబా గుడి నుండి భక్తులు మంగళవాయిద్యాలు, కోలాటాలు, భజనలతో ఊరేగింపుగా గుర్రాలచెరువు కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి పట్టుచీర, రవికె, పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు మరియు చలిమిడితో కూడిన 'ఆషాఢ సారె'ను సమర్పించారు.ఈ చివరి శుక్రవారం పూజల్లో అశ్వారావుపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు, సాయి సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గుర్రాలచెరువు స్వయంభూ అమ్మవారిని ప్రత్యేక రూపంలో అలంకరించారు.పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా అభివృద్ధి పనులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

### ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట కేజీలను అరికట్టే విధంగా వివిధ ప్రభుత్వ శాఖల మధ్య మరింత సమన్వయం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో ప్రముఖ భారత ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ భేటీ





హైదరాబాద్ : తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట ఖజానాకు జీఎస్టీ రాబడులను పెంచుకోవడంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించడం, తద్వారా పటిష్టమైన ప్రణాళికను రూపొందించడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విస్తృతం చర్చలు జరిపారు. ఎంసీఆర్ హెచ్ఆర్ డీ బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి గారితో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ గారు భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.ముఖ్యంగా జీఎస్టీ, ఎక్సైజ్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై అరవింద్ సుబ్రమణియన్ తో చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లే దిశగా జీఎస్టీ అధికారులకు ప్రత్యేక ఏఐ ఆధారిత సమాచారంతో ప్రక్రియను సులభతరం చేసే వ్యవస్థను తేనున్నట్టు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియతో వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా ఉండాలని సీఎం సూచించారు. రాష్ట్ర ఖజానాకు రాబడి పెంచుతూనే సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ను మెరుగు పరిచేలా టెక్నాలజీ వాడకం ఉంటోందని సుబ్రమణియన్ వివరించారు. ప్రధానంగా భవన, నిర్మాణ సామగ్రి విషయంలో లీకేజీలను అరికట్టే విధంగా మున్సిపల్, రేరా, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మధ్య ఏఐ సాయంతో సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు సంబంధించిన అనుమతుల దరఖాస్తు దశలోనే నిర్మాణ సామాగ్రి అవసరాలను, దానికి అనుగుణంగా పన్నుల అంచనాలు వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ డేటా తోపాటు మీసేవా, ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలను సైతం సమీకృతం చేస్తే పరిపాలనలో ఉపయోగపడుతుందని సీఎం చెప్పారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, కమర్షియల్ టాక్స్ ఉ ఎక్సైజ్ సెక్రటరీ రఘునందన్ రావు, ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## చేతిలో గొడుగు.. జనంతో అడుగు..
## రూ, 100 కోట్ల నిధులతో ఎదు లాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి



(ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆగస్టు 7 ఆకాశం వర్షిస్తోంది.. వాన తుంపరలు కాలనీ బాటలను తడుపుతున్నాయి.. అయినా ఆ ప్రజా సంకల్పం ఆగలేదు! వర్షం పడుతున్నా ఏమాత్రం వెనకడుగు వేయకుండా, ఒక చేతిలో గొడుగు పట్టుకుని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగారు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,



సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శుక్రవారం ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్‌తో కలిసి మంత్రి సాగించిన క్షేత్రస్థాయి పర్యటన పాలనకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.రూ.100 కోట్ల నిధులతో.. మోడల్ మున్సిపాలిటీగా ఏదులాపురం రూపకల్పన:ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు ఈ మంజూరు చేశారని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. గ్రామ పంచాయతీల కలయికగా ఏర్పడిన ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. వర్షపు నీరు నిలిచే లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత డ్రైనేజీ నిర్మాణాలు, తుమ్మ చెట్ల తొలగింపు, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని హామీ ఇచ్చారు.ప్రజా అవసరాలే ప్రాధాన్యం.. అధికారులకు ఆదేశాలు:ఇందిరమ్మ ఇళ్లు, స్థలాల కోసం ప్రజలు సమర్పించిన వినతులను ప్రభుత్వం అత్యంత సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న పార్కుల అభివృద్ధి పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు.నడివీధి టీ కొట్టు వద్ద నలుగురిలో ఒకడై.. వేడి టీ కప్పుతో ఆప్యాయ పలకరింపులు:హంగులు లేవు.. ఆర్భాటాలు అసలే లేవు! పర్యటన మధ్యలో సాయిగణేష్ నగర్ వీధిలోని ఒక చిన్న టీ కొట్టు వద్ద మంత్రి ఆగిపోయారు. సామాన్య పౌరుడిలా అక్కడ ఉన్న బెంచ్ మీద ఆసీనులై, స్థానికులతో కలిసి వేడివేడి టీ తాగారు. ఆ తేనీటి కప్పు నురగల్లోంచే ప్రతి ఇంటా ఉన్న సమస్యలను ఆప్యాయంగా పలకరించారు. తాగునీటి తిప్పలు, కరెంట్ తీగల భయాలు, వర్షపు నీటి ఇబ్బందులను ప్రజలు మంత్రి ముందు ఉంచగా... 'నేనున్నాను' అంటూ భరోసానిచ్చారు. తమ ఊరి నేత తమ పక్కనే కూర్చుని టీ తాగుతూ కష్టసుఖాలు వినడంతో కాలనీవాసుల సంతోషం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఎస్ఈ యుగంధర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## హిందూపురంలో దీప్తి స్కూల్
## రహదారి మూసివేత.. పేరెంట్లకు నిత్యం నరకయాతన





హిందూపురం,హిందూపురం పట్టణంలోని దీప్తి స్కూల్‌కు వెళ్లే ప్రధాన రహదారి మూసివేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పాఠశాల సమయాల్లో వందలాది ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు ఒకే చోట నిలిచిపోవడంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది.ప్రత్యామ్నాయ మార్గం సరిగా లేకపోవడం వల్ల చిన్నారులను తీసుకువచ్చే తల్లిదండ్రులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. చిన్న పిల్లలను ఒడిలో, ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్లే కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయి.విద్యార్థుల భద్రతపై కూడా ఆందోళన వ్యక్తమవుతోంది. పాఠశాల ప్రారంభం, ముగింపు వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతుండడంతో తక్షణ చర్యలు తీసుకోవాలని పేరెంట్లు కోరుతున్నారు.సంబంధిత అధికారులు, మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి రహదారిని తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని లేదా తాత్కాలిక ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పెన్షన్లపై ఆంక్షలు వద్దు..
## శంకరపట్నంలో బీజేపీ రాస్తారోకో



కరీంనగర్ జిల్లా, ఆగస్టు 7 :పెన్షన్లపై కొత్త నిబంధనల పేరుతో నిరుపేదలను అన్యాయానికి గురిచేస్తే సహించబోమని బీజేపీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా 57 ఏళ్లు నిండిన ప్రతి వృద్ధుడికి, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న ప్రతి వికలాంగుడికి, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి వితంతువుకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి నిబంధనల అడ్డంకులు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీఓ అనితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రే గొర్రెల మాయం..
## పేద కాపరి జీవనోపాధిపై దొంగల దెబ్బ!



కరీంనగర్ జిల్లా, ఆగస్టు 7 శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో గుర్తుతెలియని దుండగులు గొర్రెలను అపహరించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన గుర్రం లింగమూర్తి గత ఐదేళ్లుగా గొర్రెలు, మేకలను పెంచుకుంటూ వాటిపైనే జీవనోపాధి సాగిస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి సమయంలో ఇంటి ముందు కట్టివేసిన మూడు గొర్రె పోతులు, ఒక గొర్రెను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు.శుక్రవారం ఉదయం గొర్రెల కోసం వెళ్లగా అవి కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించినట్లు లింగమూర్తి వాపోయాడు. అపహరించబడిన గొర్రెల విలువ సుమారు రూ.35 వేల వరకు ఉంటుందని, వాటితోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు.బాధ్యులను గుర్తించి గొర్రెలను తిరిగి అప్పగించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాడు. రాత్రి వేళ పోలీసు గస్తీని మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## వర్షకొండ గ్రామంలో రోడ్లపై స్పీడ్ బ్రేకర్స్ లేక
## యాక్సిడెంట్ అయ్యి ప్రాణాలు కోల్పోతున్న జనాలు





వర్షకొండ ఆగస్టు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో వివరాలు ఇలాఉన్నాయి వర్షకొండ గ్రామంలో మెయిన్ రోడ్డుపైన బస్టాండు ఆవరణలో స్పీడ్ బ్రేకర్స్ లేక ప్రమాదాలు జరిగి యాక్సిడెంట్ లో గాయాలు అయ్యి కొందరు ప్రాణాపాయ స్థిలోకి పోతున్నారు గోధుర్ నుండి అమ్మకపేట నుండి ఇబ్రహీంపట్నం వరకు ఇబ్రహీంపట్నం నుండి వర్షకొండ వరకు రోడ్డు పైన పిటు వరకు లోతు గుంతలు అవ్వడంతో వాహనదారులు గుంతల్లో పడి గాయలపాలు అవుతున్నారు రోడ్డు మరమ్మత్తులు చేయించాలని పలుమార్లు ప్రజలు అధికారులకు రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేసిన ఇప్పటివరకు స్పందించి మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రజలు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయకపోతే గుంతల్లో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని మరమ్మత్తు చేయమని అధికారులను కోరుతున్నారు

## క్రమశిక్షణ కలిగి.. తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి.

- పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్.
- భావి విద్యార్థి నాయకులకు బాధ్యతల అప్పగింత
- ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ నర్సింగ్ యాదయ్య
- జాతీయ స్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం.



లోకల్ గైడ్/తాండూర్:బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులు పాఠశాలలో ఉన్న తోటి విద్యార్థులు అందరినీ కలుపుకొని ముందుకు వెళుతూ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్ సూచించారు. తాండూర్‌లోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇన్వెస్టిచర్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీనర్సింగ్ యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, శాష్‌లు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో, ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్లు సతీష్, వెంకటేశం, మల్లేశం, కార్యక్రమంలో పాల్గొని ప్రశంసాపత్రాలు అందజేస్తూ విద్యార్థులను అభినందించారు. ముఖ్యంగా కార్యక్రమాన్ని దీపప్రజ్వలన, జాతీయ గీతాలాపనతో ప్రారంభించి స్కూల్ క్యాబినెట్, విభాగాల క్యాబినెట్, నాలుగు హౌస్‌లకు ఎన్నికైన కెప్టెన్లు, వైస్ కెప్టెన్లను అధికారికంగా పరిచయం చేశారు. విద్యార్థులు నాయకత్వం, క్రమశిక్షణ, సేవాభావంతో బాధ్యతలు నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాట్లాడుతూ... విద్యార్థులు బాధ్యతను గౌరవంగా స్వీకరించి, క్రమశిక్షణ, సేవాభావం, నిజాయితీతో ఆదర్శ నాయకులుగా ఎదగాలని సూచించారు. డైరెక్టర్ సతీష్ మాట్లాడుతూ.. నాయకత్వం అనేది పదవి కాదని, తోటి విద్యార్థులను కలుపుకొని ముందుకు నడిపించే స్ఫూర్తి అని పేర్కొన్నారు. అనంతరం డీఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ... విద్యార్థులు మంచి విలువలు అలవర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, స్పీడ్ ల్యాబ్స్ నిర్వహించిన ఐఐటి/నీట్ ఈవోవై/ పరీక్షల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, కవాతు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ మేరకు, హెడ్ బాయ్ చరణ్ సాయి, హెడ్ గర్ల్ లక్ష్మీ ప్రసన్న తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాల ప్రతిష్ఠను నిలబెట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చివరగా జాతీయ గీతాలాపన, కృతజ్ఞతా ప్రసంగంతో కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయమే మన ఎజెండా.

## పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలి

రాష్ట్ర యువజన అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి

- తాండూర్‌లో ఘనంగా టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ.



లోకల్ గైడ్/తాండూర్: సామాజిక న్యాయమే టిఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ ప్రధాన ఎజెండా అని రాష్ట్ర యువజన అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారంతాండూర్ పట్టణంలో అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన టీఆర్ఎస్( తెలంగాణ రక్షణ సేన ) పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, జూకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజశేఖర్, తాండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరమణి తదితర నాయకులు హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తోందన్నారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పార్టీ శ్రేణులు మరింత ఐక్యంగా పనిచేసి ప్రజల సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర యువజన అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి మాట్లాడుతూ.. యువత పార్టీకి వెన్నెముకలాంటివారని, గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే అసలైన బలమని, రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. తాండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరమణి మాట్లాడుతూ...,తాండూర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పార్టీకి ప్రజల మద్దతును మరింత పెంచేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా విభాగం, స్థానిక నాయకులు దీపక్ రెడ్డి, శ్రీనివాస్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చల్లంగా చూడు ఎల్లమ్మ తల్లి

## తాండూర్ లో ఘనంగా శాఖాంబరి ఉత్సవాలు.

- ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం
- ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్.
- శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పూజారి పాండు.




లోకల్ గైడ్ తాండూరు: ప్రజలందరినీ చల్లంగా చూడు ఎల్లమ్మ తల్లి అంటూ బిజెపి జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాఢ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని తాండూరు పట్టణంలోని వాల్మీకి నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శాకాంబరీ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు. శాకాంబరీ అలంకరణతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు పూజారి పాండు ఆహ్వానం మేరకు, బీజేపీ జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి పాండు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే కంజర్ల విజయలక్ష్మి యాదవ్ కూడా ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. మాజీ కౌన్సిలర్ అంతారం లలిత ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా ఆలయానికి వచ్చిన మహిళలు ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకుని ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరాజ్ కృష్ణ, కౌన్సిలర్లు కిరణ్ ముదిరాజ్, నాగారం మల్లేశం, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, గొల్ల మల్లేశం, సిద్ధిరి ప్రకాష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్.

# 3.25 లక్షల నగదు స్కూట్నీ ,చోరీ పరికరాలు స్వాధీనం.

నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ జి. రమేష్ వెల్లడి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.పగటి పూట తాళం వేసి ఉన్న ఇండ్లను, అపార్ట్ మెంట్‌లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న కరడుగట్టిన అంతర్రాష్ట్ర దొంగను అరెస్ట్ చేసిన నల్లగొండ సబ్ డివిజన్ పోలీసులు అరెస్టు చేసినట్లు నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ జి రమేష్ వెల్లడించారు. రూ.3.25 లక్షల నగదు, స్కూటీ, చోరీ పరికరాలు స్వాధీనం -- మరో ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టామన్నారు. నల్లగొండ సబ్ డివిజన్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న వరుస పగటి పూట చోరీలపై ప్రత్యేక దృష్టి సారించిన నల్లగొండ టౌన్, టౌన్ పోలీసుల సమన్వయంతో అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఒక ప్రధాన నిందితుడిని అరెస్టు చేసి కేసును ఛేదించారు. నిందితుడి వద్ద నుంచి రూ.3.25 లక్షల నగదు, ఒక స్కూటీ, చోరీలకు ఉపయోగించిన ఇనుప రాడ్లు, మాస్క్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

### కేసు నమోదు:

జూలై 26న నల్లగొండ పట్టణంలోని వి.టి. కాలనీలో గల అపార్ట్ మెంట్‌లోని ఓ ఫ్లాట్ తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు అపహరించబడిన ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్.286/2026 కింద నల్లగొండ ×× టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారాన్ని విశ్లేషిస్తూ నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టారు.

### అరెస్టు వివరాలు :

దర్యాప్తులో భాగంగా ఈ నెల 6న సాయంత్రం సుమారు 5.00 గంటలకు నల్లగొండలో మరోసారి చోరీలకు పాల్పడేందుకు స్కూటీపై వస్తున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నసీమ్ (48), తండ్రి రహీముద్దీన్, హోటల్ వర్కర్, స్వస్థలం సుభాష్ విహార్, భజన్‌పురా, నార్త్ ఈస్ట్ ఢిల్లీను పానగల్ బైపాస్ రోడ్డువద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నల్లగొండ వన్ టౌన్, నల్లగొండ టౌన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా వేదాయపాలెం, తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పలు చోరీ కేసుల్లో తన ప్రమేయాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి వివిధ చోరీ కేసులకు సంబంధించిన రూ.3,25,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### నేరం చేసిన విధానం .

విచారణలో ఈ ముఠా అత్యంత తెలివిగా చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ముందుగా తాళం వేసి యజమానులు లేని ఇళ్లను గుర్తించి, అక్కడ కొంతసేపు రెక్కీ నిర్వహించేవారు. ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న అనంతరం పగటి సమయంలో అపార్ట్ మెంట్లు, ఇండ్ల తాళాలను ఇనుప రాడ్లతో పగులగొట్టి లోపలికి ప్రవేశించి బంగారు ఆభరణాలు, నగదు దోచుకుని వెంటనే అక్కడి నుంచి పరారయ్యేవారు. నల్లగొండలో జరిగిన సంఘటనలో జూలై 26 న ప్రధాన నిందితుడు మహమ్మద్ నసీమ్, అతనిసహచరుడు ఇర్షాద్ స్కూటీపై నల్లగొండకు రాగా, మరో నిందితుడు షరీఫ్ కారులో వచ్చి బయట కాపలా కాశాడు. ఈ ముగ్గురు కలిసి నల్లగొండ ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ఇళ్లలో తాళాలు పగలగొట్టి (5) తులాల బంగారు నగలు, నగధు రూపాయలు 30,000/- మరియు నల్లగొండ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వి.టి. కాలనీలోని అపార్ట్ మెంట్‌లో ఫ్లాట్ తాళం పగులగొట్టి (3) తులాల బంగారు ఆభరణాలు మరియు నగధు అపహరించిన ఘటన కూడా ఇదే ముఠా చేసినట్లు విచారణలో తేలింది. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా వేదాయపాలెం లో ఇంటి తలుపు తాళాలు పగలగొట్టి (24) తులాల బంగారు ఆభరణాలు, (03) కిలోల వెండి ఆభరణాలు మరియు తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి తలుపు తాళాలు పగలగొట్టి (9) తులాల బంగారు ఆభరణాలు, (15) తులాల వెండి ఆభరణాలు నమోదైన పలు చోరీ కేసుల్లో కూడా ఈ ముఠా ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

### నేరచరిత్ర:

ప్రధాన నిందితుడు మహమ్మద్ నసీమ్ పాత నేరస్థుడు. తన సహచరులు ఇర్షాద్, షరీఫ్‌లతో కలిసి గతంలో ఢిల్లీ, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్, ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ ప్రాంతాల్లో అనేక చోరీలకు పాల్పడి అరెస్టై జైలు శిక్ష అనుభవించి బెయిల్‌పై విడుదలయ్యాడు. తరువాత ఢిల్లీలో పోలీసుల నిఘా పెరగడంతో హైదరాబాద్‌కు వచ్చి రాయదుర్గం, ఉప్పల్, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస చోరీలకు పాల్పడ్డాడు. ఆ కేసుల్లో అరెస్టై సుమారు రెండు సంవత్సరాలు చర్లపల్లి జైలులో శిక్ష అనుభవించిన అనంతరం విడుదలై, మూడు నెలల క్రితం హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో అద్దె ఇంటిని తీసుకుని అక్కడే నివసిస్తూ తిరిగి చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది.

### స్వాధీనం చేసుకున్న ఆస్తి:

నగదు -- రూ.3,25,000/- స్కూటీ -- -1374 రెండు ఇనుప రాడ్లు ఒక ముఖానికి ధరించే మాస్క్ ఒక సెల్‌ఫోన్

### పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు:

ఈ కేసులో పరారీలో ఉన్న ఇర్షాద్, షరీఫ్ ల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రాష్ట్రాల మధ్య సమన్వయంతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. త్వరలోనే వారిని కూడా అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ కేసును నల్గొండ డీఎస్పీ కే . శివరాం రెడ్డి పర్యవేక్షణలో నల్లగొండ వన్ టౌన్ సీఐ ఏ.రాజశేఖర్ రెడ్డి, నల్లగొండ టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె .ఆది రెడ్డి, ఆధ్వర్యంలో సమర్థవంతంగా దర్యాప్తు చేసి, ప్రధాన నిందితుడిని అరెస్టు చేసి రూ.3.25 లక్షల నగదు రికవరీ చేయడంతో పాటు కేసును ఛేదించిన వన్ టౌన్ సీఐ ఏ.రాజశేఖర్ రెడ్డి, ఎస్ ఐ డి.సైదబాబు, ఎస్ ఐ ముత్తయ్య, జి .మానస మరియు పోలీసు సిబ్బంది రబ్బాని, శంకర్, అంజద్, లావూరి బాలకోటి,మహమ్మద్ షకీల్, జానకి రాములు, హోం గార్డ్ శ్రీను లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

## యాదవులపై వరుస దాడులను తిప్పికొడదాం

## బీసీల రక్షణ చట్టం కోసం ఐక్యంగా పోరాడాలి

రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి పిలుపు



కుత్బుల్లాపూర్, 07( లోకల్ గైడ్ ప్రతినిధి)యాదవులపై జరుగుతున్న వరుస దాడులు, బీసీ నాయకులపై అక్రమ కేసులు, వేధింపులను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా పోరాడాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు పిలుపునిచ్చారు. బీసీలకు ప్రత్యేక రక్షణ కల్పించే చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, బీసీ వర్గాలకు చెందిన యాదవ నాయకుడు వట్టే యాదయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై నమోదైన కేసులను తీవ్రంగా ఖండించారు. బీసీ నాయకులు రాజకీయంగా, సామాజికంగా ఎదుగుతున్న సమయంలో వారిని అడ్డుకునే ప్రయత్నాలను సహించేది లేదన్నారు. యాదవులపై జరుగుతున్న దాడులు, అక్రమ కేసులు, వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని నాయకులు ప్రకటించారు. ఉద్యమంలో భాగంగా 33 జిల్లాల్లో ప్రెస్‌మీట్లు, నల్ల బ్యాడ్జీలతో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తామని తెలిపారు. సూర్యాపేటకు చెందిన వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని ఆయన ఎదుగుదలను అడ్డుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమితి అధ్యక్షుడు మేకల రాములు ఆరోపించారు. ఇలాంటి చర్యలను ఎదుర్కొనేందుకు బీసీలంతా ఐక్యంగా నిలవాలని ఆయన కోరారు. యాదవులపై దాడులు, బీసీ నాయకులపై అక్రమ కేసులు, వేధింపులకు అడ్డుకట్ట వేయాలని, బీసీలకు ప్రత్యేక రక్షణ కల్పించే చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో సమితి ప్రధాన కార్యదర్శి వంటల జంగయ్య యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శ్రీనివాస్ యాదవ్, కేసబోయిన వీరేంద్ర యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ఎడ్ల కిరణ్ యాదవ్, ధనరాజ్ యాదవ్, పంచక మహేష్ యాదవ్, వట్టేల మహేంద్ర యాదవ్, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 10న జైల్ బరో జయప్రదం చేయండి.

మెడికల్ ఆఫీసర్లకు వినతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కేంద్ర బిజెపి కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నల్లగొండ పట్టణంలో జరుగు నిరసన ర్యాలీ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో లైన్ వాడ మాన్యం చెల్క పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పోరాడు సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే జైల్ బరో సందర్భంగా నల్గొండ పట్టణంలో జరిగే నిరసన ర్యాలీలో ఆశ కార్యకర్తలంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు లైన్ వాడ, మన్యంచెల్క, పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా కార్యకర్తలు ఎడవెల్లి ప్రేమలత సిహెచ్ వీరభద్రమ్మ శోభారాణి అనురాధ సబిత మాధవి తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగుపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి -రంగారెడ్డి జిల్లా కలెక్టర్



సి. నారాయణ రెడ్డి. రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): వరిసాగుపై పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగుచేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా, ప్రత్యామ్నాయ పంటల సాగు, కూరగాయల సాగు వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ప్రస్తుత వాతావరణ అంచనాలు, నీటి లభ్యత, జలాశయాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రైతులు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. అధిక నీటి అవసరం ఉండే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, నువ్వులు వంటి పంటలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు కూడా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. అనిశ్చిత వర్షపాతం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని, అందువల్ల వాతావరణ హెచ్చరికలు, వ్యవసాయ శాఖ సూచనలను నిరంతరం అనుసరిస్తూ నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఐఏఎస్ సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడంతో పాటు, వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కోరారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

## రోడ్ల పై వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు..

గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్



లోకల్ గైడ్ న్యూస్ 07 కొందుర్గ్.. గత కొద్ది రోజులుగా వర్షాలు బారీగా కురుస్తున్నందున గ్రామంలో కొన్ని ప్రదేశాల్లో రోడ్లపై నీరు నిలిచి ప్రజా రవాణా వ్యవస్థ కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గమనించిన గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ అలాంటి పనులకు శాశ్వత పరిష్కారం చూపుతూ నీరు లోతట్టు ప్రదేశాలకు ప్రవహించేలా గట్టి చర్యలు చేపట్టారు ఈ చర్యల వల్ల నీరు సజావుగా. ప్రవహించి రవాణ వ్యవస్థ సక్రమంగా జరిగి మురుగు లేకుండా ఈగలు దోమల స్థావరానికి అవకాశం లేకుండా మంచి స్వచ్ఛత పరిశుధ్యానికి ప్రాదాన్యత ఇచ్చారుఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొజ్జిగారి వాసురి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో చేనేత ఉత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం గా నిర్వహించుకోవడం సంతోషకరం.

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన చేనేత ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసేలా 1905 లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో చేనేత ఉత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7న "జాతీయ చేనేత దినోత్సవం" గా నిర్వహించుకోవడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అక్కడి నుండి రాఘవేంద్ర కాలనీ వరకు నిర్వహించిన చేనేత ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భాగంగా నిర్వహించిన స్వదేశీ ఉద్యమం సందర్భంగా చేనేత గొప్పతనాన్ని అందరికీ చాటి చెప్పడం జరిగిందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకునే తదనంతరం దేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు,చేనేత రంగానికి వివిధ రకాలుగా సహాయ ,సహకారాలు అందిస్తున్నదని , చేనేత కార్మికులకు బ్యాంకు రుణాలు, పెన్షన్లు అందిస్తున్నదని చెప్పారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత రంగానికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత రంగానికి చేయూతనివ్వాలని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ ర్యాలీలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, చేనేత సంఘాల నాయకులు కర్నాటి వెంకటేశం, గంజి మురళి ,రాపోలు దత్త గణేష్, చేనేత సంఘాల అధ్యక్షులు పద్మశాలి సంఘం అధ్యక్షుడు పి. సత్యనారాయణ, కర్నాటి యాదగిరి ,పవర్లూమ్స్ జిల్లా ఓనర్ల సంఘం అధ్యక్షులు చేరుపల్లి శ్రీనివాస్, చేనేత కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు లో డాక్టర్ లేక కాలి కుర్చీతో దర్శనమిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం..

విష జ్వరాలు విజృంభిస్తున్న వెల అందుబాటులో లెని డాక్టర్..



వాజేడు, లొకల్ గైడ్ :- ములుగు జిల్లా వాజేడు మండలం లో గల పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గ్రామ సర్పంచ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో లో డాక్టర్ డ్యూటీ లో లేకపోవడం బట్టి సర్పంచ్ ఆగ్రహం వ్యక్త పరిచసారు.వర్ష కాలం కాబట్టి ప్రజలు సీజనల్ వచ్చే వ్యాధులు ఎక్కువగా ఉంటాయి



కాబట్టి ఈ సమయం లో డాక్టర్ లేకపోవడం గమనర్హం. ఈ సందర్బంగా మాట్లాడుతూ అదనపు డాక్టర్ ను నియమించి, మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు.

### డాక్టర్ పై ప్రధాన ఆరోపణలు:

ఉన్న ఒక్క రోజు కూడ పుల్ డె ఉండటం లేదని, ప్రభుత్వ ఉండటానికి కోటర్స్ ఇచ్చిన స్తానికంగా ఉండరని .30 కిలో మీటర్ లా దూరం నుండి రాకపోకలు చేయడం,ఈయన ఎప్పుడు వస్తే అదే డ్యూటీ టైం సమయపాలన ఈయనకు వర్తించదు.ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు పట్టించు కోవడం లేదని ఆరోపణలు వినబడుతున్నాయి. గ్రామాలలో విష జ్వరాలు విజృంభిస్తున్న తరుణం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ అందుబాటులో లేకపోవడం బట్టి బాధాకరం అని అన్నారు.ఇప్పటి కైనా విద్యాధికారి అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు చేయాలని ప్రజలు కోరుతున్నారు..

## వరుణ యాగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.ఈ నెల 10న నాగార్జునసాగర్ సమీపంలోని విజయ విహార్ వద్ద నిర్వహించనున్న వరుణ యాగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హాజరుకానున్నారన్న ప్రాథమిక సమాచారం మేరకు ఏర్పాట్ల విషయమై నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ శుక్రవారం నాగర్జున సాగర్ సమీపంలోని విజయ విహార్ ను సందర్శించారు. వరుణ యాగం నిర్వహించే యాగస్థలి, ప్రవచనశాల ,యాగ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్ల పై దేవాదాయ , రెవెన్యూ, పోలీసు,ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.వరుణ యాగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యాగశాల ఏర్పాటు చేసే ప్రదేశం, భారీకేడింగ్ , పగోడాల ఏర్పాటు,ప్రవచనశాల ,టెంట్లు,ఎల్ఈడిలు,పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు వివిధ ప్రాంతాల నుండి యాగం నిర్వహించేందుకు వచ్చే ఋత్వికులు,అర్చకులకు వసతి సౌకర్యాల వంటి ఏర్పాట్లన్నీ చేయాలని చెప్పారు. అంతేకాక అన్ని చోట్లా భారీకేడింగ్ ఏర్పాటు చేయాలని ,ప్రవచనాలు వినేందుకు బయట నుండి వచ్చే సాధారణ ప్రజలకు , యాగానికి హాజరయ్యే ప్రముఖులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, మంత్రులు,పార్లమెంట్ సభ్యులు,శాసనమండలి, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు అధిరులు హాజరుకానున్న దృష్ట్యా యాగశాల వద్ద యాగాన్ని తిలకించేందుకు అవసరమయ్యే ఏర్పాట్లతో పాటు,బందోబస్తు, ఇతర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.విజయవిహార్ మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోటేశ్వరరావును ఆదేశించారు.అవసరమైన చోట పగోడాల ఏర్పాటుతోపాటు, తాగునీరు,మూత్రశాలలు, ముందు రోజు నుండి యాగానికి వచ్చే ఋత్వికులు ,అర్చకులకు భోజన,వసతి సదుపాయాలు కల్పించాలన్నారు.పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ,వరుణ యాగం నిర్వహించే స్థలం మొత్తం ప్లాన్ తో సహా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రమేష్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, యాదాద్రి దేవాలయ డిప్యూటీ ఈవో డి. భాస్కర్ జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కే. భాస్కర్ ,డీఎస్పీ రవి, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ ఆధ్వర్యంలో

ఆగస్టు 10న ఉచిత కంటి పరీక్షా శిబిరం




భద్రాచలం : లోకల్ గైడ్ :ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ ఆధ్వర్యంలో ఆగష్టు 10వ తేదీ (సోమవారం) ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు తెలిపారు. భద్రాచలంలోని పాత ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా ఉన్న అసోసియేషన్ కార్యాలయంలో వరంగల్ శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఈ శిబిరం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. కంటి పరీక్షల్లో క్యాటరాక్ట్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికి వరంగల్‌కు ఉచిత రవాణా సౌకర్యంతో తీసుకెళ్లి శస్త్రచికిత్స నిర్వహించడంతో పాటు వసతి, భోజనం, మందులు పూర్తిగా ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఆపరేషన్ అనంతరం తిరిగి భద్రాచలంలోని అసోసియేషన్ కార్యాలయం వరకు ఉచితంగా తీసుకువస్తారని వివరించారు. శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా తమ హెల్త్ కార్డు వెంట తీసుకురావాలని నిర్వాహకులు కోరారు. ఈ ప్రకటనను అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, మాదిరెడ్డి రామ్మోహనరావు, కోశాధికారి డి. కృష్ణమూర్తి, సీనియర్ ఉపాధ్యక్షులు ముగడ హరినాథ్, ఎస్. రాజబాబు విడుదల చేశారు. కార్యక్రమంలో విష్ణు, మొలకల సుబ్రహ్మణ్యం, మల్యాల కిషన్‌రావు, గోర్సా మురళీకృష్ణ, టీ. దాసు, చుక్క రాంబాబు, కన్నయ్యలాల్, వి. రాంబాబు, సూరిశెట్టి కృష్ణ, శ్యాంసుందరరావు, పురుషోత్తం బన్సీలాల్, ఎన్. జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వరల్డ్ స్కూల్ లో అంబరాన్నంటిన బోనాల సంబరాలు






( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్ నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఆనందోత్సవాల మధ్య బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లాపురం అరుంధతి వెంకట్ రెడ్డి ( శ్రీ నిధి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ రంగారెడ్డి , ప్రెసిడెంట్ ఆఫ్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్)హాజరై వేడుకలను ప్రారంభించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించారు. బోనాల పండుగ విశిష్టత, ప్రాముఖ్యతను వివరించే ప్రసంగాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన బోనాల నృత్యం, యెల్లమ్మ నృత్యం, పోతురాజుల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ముఖ్య అతిథి నల్లాపురం అరుంధతి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగతులసి , వైస్ ప్రిన్సిపాల్ వెంకట కృష్ణ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

## ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి-

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు లు.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. . శుక్రవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రులు జిల్లా కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాల్లో రూపొందించిన కంటింజెన్సీ క్రాప్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని, రైతులు అధిక నీటి అవసరమున్న వరి సాగుపై అధికంగా ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న నీటి వనరులు, వర్షాభావ పరిస్థితుల్లో నీటి అవసరం అధికంగా ఉండే పంటల సాగు వల్ల కలిగే ప్రమాదాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల ఎంపికలో రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, వ్యవసాయ సలహాలు అందించడంతో పాటు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.కంటింజెన్సీ క్రాప్ ప్లాన్ జిల్లా స్థాయికే పరిమితం కాకుండా మండల, గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు తగిన సమాచారం, ప్రభుత్వ సహాయక చర్యలు అందేలా చూడాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి జిల్లాలో నీటిపారుదల సలహా మండలి సమావేశాలను తక్షణమే నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జలాశయాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఇతర నీటి వనరుల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను సమీక్షించి, ఆ సమాచారాన్ని రైతులకు పారదర్శకంగా తెలియజేయాలని సూచించారు. దీంతో రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుని నీటి అవసరం అధికంగా ఉండే పంటల సాగును నివారించగలరని తెలిపారు. వ్యవసాయ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు.పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ స్వయం సహాయక సంఘాల ద్వారా సమీకృత వ్యవసాయ చెరువుల నిర్మాణంపై వివరించారు. జిల్లాల్లో ఈ పనులను వేగవంతం చేసి నీటి సంరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్లకు సూచించారు.వనమహోత్సవ కార్యక్రమం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, ఈ నెల 15న సంగారెడ్డిలో గౌరవ ముఖ్యమంత్రి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అటవీ శాఖ అధికారి శివ ఆశిష్ సింగ్, జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) సురేష్ మోహన్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట నారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారులు వనజాత, హరీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, విద్యాశాఖ అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దక్షిణ కొరియాలో మత స్వేచ్ఛ అణచివేతపై అంతర్జాతీయ ఆందోళన

బిలీ మాన్-హీ నిర్బంధాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 07 (లోకల్ గైడ్ ప్రతినిధి)దక్షిణ కొరియాలో మత స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ ఉల్లంఘనలపై హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో న్యాయ నిపుణులు, మానవ హక్కుల కార్యకర్తలు, పౌర సమాజ ప్రతినిధులు సంఘీభావ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇదే సమయంలో సియోల్‌లో హ్యూమన్ రైట్స్ వితౌట్ ఫ్రంటియర్స్ (హెచ్ఆర్‌డబ్ల్యూఎఫ్), సెస్నూర్, కాప్ ఎల్‌సీ, ఫోరెఫ్ తదితర అంతర్జాతీయ సంస్థలు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించాయి.ఈ సందర్భంగా అంతర్జాతీయ కూటమి ప్రతినిధులు మాట్లాడుతూ, దక్షిణ కొరియా ప్రభుత్వం, న్యాయవ్యవస్థ మైనారిటీ మత సమాజాల పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ముఖ్యంగా షిన్‌చియోంజీ చర్చ్ ఆఫ్ జీసస్ అధ్యక్షుడు 95 ఏళ్ల లీ మాన్-హీపై విచారణకు ముందే విధించిన ...

# అశ్వారావుపేట బిఆర్ఎస్ లో ముదిరిన వర్గపోరు?




నిలువునా చీలిన గులాబీ దళం!

లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటఅధికారంలో ఉన్నప్పుడు ఓ వెలుగు వెలిగిన తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకత్వం, అధికారం పోయాక ప్రజల తరపున నిలబడి పోరాడాల్సింది పోయి స్వప్రయోజనాలు, వర్గపోరుతో కుమ్ములాడుకుంటోందని ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నిలువునా చీలిపోయి, ఐక్యతను పూర్తిగా కోల్పోయిందని, అధిష్టానం జోక్యం చేసుకొని వర్గపోరును సమన్వయపరుస్తుందని ఆశించిన శ్రేణులకు నిరాశే మిగిలినట్లుగా కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

### ఏకపక్ష నిర్ణయాలు -- ముదిరిన వివాదం!

గత కొంతకాలంగా పార్టీ రెండు వర్గాలుగా విడిపోయి వ్యూహాత్మక పోరు సాగిస్తోందని, ఒక వర్గానికి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వం వహిస్తుండగా, మరో వర్గానికి మాజీ ఎమ్మెల్యే, మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు నాయకత్వం వహిస్తున్నట్లుగా తెలుస్తుంది. ?ఇటీవల మండల కోఆర్డినేటర్ ఎంపిక విషయంలో మెచ్చా నాగేశ్వరరావు తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలే ఈ విభాగానికి ప్రధాన కారణమని కార్యకర్తలు మండిపడుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నుంచి నిన్నటి మున్సిపల్ ఎన్నికల వరకు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి, అనేకమంది గ్రామపంచాయతీ సర్పంచ్, కౌన్సిలర్లను గెలిపించిన కాసాని చంద్రమోహన్ ను పక్కనబెట్టి, కమిటీ సమావేశం కూడా నిర్వహించకుండా జూపల్లి రమణారావును కోఆర్డినేటర్ గా నియమించడం తీవ్ర దుమారం రేపిందని, ఇష్టం ఉన్నవారు ఉండండి, లేనివారు వెళ్ళిపోండి అంటూ నాయకత్వం ప్రదర్శించిన ఒంటెద్దు పోకడలు, దురుసు ప్రవర్తన పార్టీని మరింత దిగజార్చాయని కార్యకర్తలు విమర్శిస్తున్నారు.

### రెండుగా చీలిన నాయకత్వం

ఈ వివాదంతో అశ్వారావుపేట బిఆర్ఎస్ ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారైంది. పార్టీ రెండు స్పష్టమైన గ్రూపులుగా విడిపోయి వేర్వేరుగా కార్యకలాపాలు నిర్వహిస్తోందని, మొదటి వర్గంలో జూపల్లి రమణారావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, యూఎస్ ప్రకాష్, మాజీ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సంక ప్రసాద్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు నారం రాజశేఖర్ తదితరులు ఉండగా ?రెండో వర్గంలో కాసాని చంద్రమోహన్, మున్సిపాలిటీ చైర్పర్సన్ అభ్యర్థిగా పోటీ చేసిన నాగ శేష పద్మ, డాక్టర్ భూక్య ప్రసాద్, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ భూక్య ఉదయ జ్యోతి, 7వ వార్డు కౌన్సిలర్ కొల్లి రవి కిరణ్, సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్, జుజ్జూరపు శ్రీరామ్మూర్తి తదితరులు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.

### టిక్కెట్ల కొట్లాట -- ప్రజల పట్ల నిర్లక్ష్యం

భవిష్యత్తులో ఎమ్మెల్యే టికెట్ నాదంటే నాదని మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరే ఈ గొడవలకు అసలు కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పదవులే పరమావధిగా భావించి, ప్రతిపక్ష హోదాలో ప్రజా పోరాటాలను గాలికి వదిలేశారని సొంత పార్టీ కార్యకర్తలే బాహాటంగా విమర్శిస్తున్నారు. ?కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారెంటీలు, హామీలతో ప్రజలను వంచిస్తుంటే, దానిపై ఉద్యమించి ప్రజలకు అండగా నిలవాల్సిన కీలక తరుణంలో బిఆర్ఎస్ నాయకులు అంతర్గత పోరుతో కాలాన్ని వృథా చేస్తున్నారని, ఈ నీచ రాజకీయాలను చూసి నియోజకవర్గ ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి దాపురించింది. ?అశ్వారావుపేటలో ఒకసారి గెలిచిన ఎమ్మెల్యే మళ్లీ గెలవరనే ఆనవాయితీ ఉంది. కానీ బిఆర్ఎస్ నాయకుల ఈ దిగజారుడు వైఖరిని చూస్తుంటే, భవిష్యత్తులో ఆ ఆనవాయితీని తుడిచిపెట్టేసి, మళ్లీ కాంగ్రెస్ పార్టీకే విజయాన్ని తాంబూలంలో పెట్టి ఇచ్చేలా వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. నిలువునా చీలిపోయిన బిఆర్ఎస్, బాధ్యతారాహిత్యంతో ప్రజలకు ఎలాంటి సందేశమిస్తుందో వేచి చూడాల్సిందే!.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\